



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి వికారాబాద్ మేడ్చల్

బుధవారం 20 ఆగస్టు 2025 పేజీలు 10

# పక్షం రోజుల్లో దరఖాస్తులన్నీ పరిష్కరించాలి

**▶▶ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ▶▶ అధికారులతో సమీక్షా సమావేశం**



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 19): ఇటీవల నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో అందిన దరఖాస్తులను అధికారులు త్వరిత గతిన పరిష్కరించాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆదేశించారు. మంగళవారం షాద్‌నగర్ రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రారెడ్డి హాజర య్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులలో రైతుల నుండి వచ్చిన ధరఖాస్తులను పక్షం రోజుల్లో పరిష్కరించాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రంగారెడ్డి జిల్లా రివ్యూ కార్యక్రమంలో పాల్గొంటారని ఆ లోపే దరఖాస్తుల పరిష్కారం పూర్తికావాలన్నారు. పూర్తి స్థాయిలో అర్హులందరికి రేషన్ కార్డులు అందించాలని సూచించారు. రేషన్ కార్డుల విషయంలో అధికారులు అలసత్వం ప్రదర్శించ కుండా పనిచే యాలన్నారు. ఈ సందర్భంగా రెవెన్యూ సదస్సులలో నియోజకవర్గ వ్యాప్తంగా మొత్తం 3105 దరఖాస్తులు అందాయని వాటిలో పరిశీలనకు 1937 దరఖాస్తులు అప్రూవ్ అయ్యాయని అధికారులు ఎమ్మెల్యేతో పాటు జిల్లా అడిషనల్ కలెక్టర్ దృష్టికి తెచ్చారు. రైతుల నుండి వచ్చిన మొత్తం దరఖాస్తుల్లో 1183 దర ఖాస్తులు రిజెక్ట్ కాగా ఇప్పటివరకు 548 దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించినట్లు అధికారులు తెలిపారు. కొన్ని సాంకేతిక కారణాల వల్ల భూభారతిలో పరిష్కరణ పొందిన దరఖాస్తుల సంఖ్య తక్కువగా చూపిస్తుందన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా సంక్షేమ పథకాల అమలు చేస్తుందని అధికార యంత్రాంగం అందుకు తగ్గట్లుగా ప్రజలకు అవి చేరేందుకు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో ఆర్డీవో సరితతో పాటు పలు మండలాలకు చెందిన రెవెన్యూ శాఖ అధికారులు పాల్గొన్నారు.

ఏసీబీకి చిక్కిన అవినీతి చేపలు

# ఆమనగల్లు తాసిల్దార్

**కార్యాలయంపై అవినీతి నిరోధక శాఖ దాడులు**

**వివరాలు వెల్లడించిన ఏసిబి డీఎస్పీ శ్రీధర్**






ఆమనగల్లు మేజర్ న్యూస్ (ఆగస్టు 19) ఏసీబీ అధికారులు నిత్యం దాడులు చేసి కేసులు నమోదు చేస్తున్న అవినీతి అధికారులు మాత్రం లంచం తీసుకోవడం మానడం లేదు. మంగళవారం అమనగల్లు తాసిల్దార్ కార్యాలయం పై ఏసీబీ డిఎస్పి శ్రీధర్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. అవినీతికి పాల్పడినట్లు పక్క ఆధారాలతో కేసు నమోదు చేశారు. తాసిల్దార్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్పి శ్రీధర్ వివరాలను వెల్లడించారు. మిగతా 2లో

పెద్దేముల్ మండలానికి

# యూరియా బస్తాలు వచ్చేసాయి

**-తట్టేపల్లి పిఏసిఎస్‌కు 1120 బస్తాలు - పెద్దేముల్ ఎఫ్ఎస్‌సిఎస్‌కు 560 బస్తాలు**



**పెద్దేముల్,మేజర్ న్యూస్ (అగష్టు 19)**: మండలంలోని పెద్దేముల్ రైతు సేవా సహకార సంఘం, తట్టెపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంకు యూరియ వచ్చెసింది.పెద్దేముల్ పీఏసీఎస్‌కు (560 ) బస్తాలు , తట్టెపల్లి పీఏసీఎస్‌కు (1120) బస్తాల యూరియ వచ్చినట్లు సంబందిత అధికారులు తెలయచేశారు. మంగళవారం తట్టెపల్లిలో రైతులకు పంపిణి చేయగా , పెద్దేముల్‌లో లారీ ఆలస్యం కావడంతో బుదవారం ఉదయం పంపిణి చేయడం జరుగుతుందన్నారు. పెద్దేముల్ మండలంలో వర్షాకాలం పంటల సాగుకు సుమారు 55, 822 బస్తాల యూరియ అవసరం ఉండగా , ఇప్పటి వరకు మార్క్ ఫెడ్ ద్వార 25. 633 బస్తాల యూరియ , ఫర్టిలైజర్ దుఖాణాలకు 4.450 బస్తాలు, అంబురామేశ్వర రైతు సహకార సంఘంకు త్వరలో మరో ఓ లారీ రాబోతుందందని పెద్దేముల్ వ్యవసాయ అధికారి పవన్‌ప్రీతమ్ పెర్కోన్నారు. కాగ మండలంలో ఇప్పటి వరకు 31.089 బస్తాల యూరియ అందచేయడం జరిగిందన్నారు.గత వారం రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు వరి , చెరుకు, పసుపు, మొక్క జోన్న, కంది పంటలు అధికంగా సాగుచేయడంతో యూరియ అవసరం ఉందని రైతులు అంటున్నారు.



కలెక్టర్ సారు మా లింగన్‌పల్లికి ఒక్కసారి రారా....

# మా రోడ్డును బాగు చేయించండి...

**- చినుకు పడితే చిత్తడే... లింగన్ పల్లి రోడ్డు - అధికారులకు, నాయకులకు పలుమార్లు విన్నవించిన ఫలితం మాత్రం శూన్యం - సంవత్సరాలు గడిచిన మట్టి రోడ్డును బాగు చేయరా.. - ప్రాణాలు పోతే గాని రోడ్డును బాగు చేయరా**



దోమ, మేజర్ న్యూస్ (ఆగస్టు 19):వికారాబాద్ జిల్లా దోమ మండలపరిధిలో లింగన్ పల్లి మట్టి రోడ్డు వర్షం దాటికి అధ్వానంగా మారింది. చిన్నపాటి వర్షం పడితే చాలు ఈ మట్టి రోడ్డు మొత్తం బురద మయంగా మారుతుంది. వర్షానికి రోడ్డుపైపెద్దపెద్దగుంతలుఏర్పడడంతో దోమ మండల కేంద్రానికి వెళ్లాలంటే, పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు,గ్రామస్తులు,రైతులు, వృద్ధులు, వాహనదారులు, తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు తెలిపారు .ప్రతి సంవత్సరం వర్షాకాలం వస్తే ఇదే పరిస్థితి.చినుకు పడితే చిత్తడి రోడ్డుపై ప్రయాణించేందుకు నానా అవస్థలు ఎదుర్కొంటున్నారు. ఏప్పుడు ఏం జరుగుతుందో అని గ్రామస్తులు చీకటి అయితే చాలు ప్రాణాలనుగుప్పట్లోపెట్టుకుని వెళ్తున్నామని అన్నారు .చిన్నపాటి వర్షం పడితేనే ఈ మట్టి రోడ్డు బురదమయంగా మారుతున్నది. రోడ్డుపై పెద్దపెద్ద గుంతలు ఏర్పడి నీళు నిలవడంతోఆనీటినిగ్రామస్తులు ఏచ్ నర్సింలు,బి.దస్తయ్య రోడ్డు పై నీటిని నిలవకుండా తీసివేయడం జరిగింది. ఈ రోడ్డుపై మండల కేంద్రానికి వెళ్లాలంటే విద్యార్థులు, గ్రామస్తులు, వాహన చోదకులు నానాఇబ్బందులుఎదుర్కొంటున్నారు. అన్ని రాత్రి అయితే చాలు ఎప్పుడు ఏం జరుగుతుందో అని రాత్రి వేళలో ప్రాణాలను అరి చేతిలో గుప్పెట్లో పెట్టుకొని వెళ్తున్నామని. ఎన్నో సంవత్సరాలు గడిచిన ప్రభుత్వాలు, నాయకులు మారిన రోడ్డు మాత్రం బాగు చేసే నాథుడే లేడని గ్రామస్తులు తెలిపారు. ఇప్పటికైనాఅధికారులు,నాయకులుస్పందించి ప్రమాదాలు జరగక ముందే రోడ్డునుబాగు చేయాలని గ్రామస్తులు తెలిపారు.

# తాండూరులో ఏసీబీ అధికారుల దాడి

**-ఏసీబీ వలలో మున్సిపల్ ఉద్యోగి. -తాండూరులో కలకలం సృష్టించిన సంఘటన.**



తాండూరు మేజర్ న్యూస్(ఆగస్టు 19): తాండూరు పట్టణం లోని మున్సి పల్ కార్యాలయంలో పని చేస్తున్న ఒక ఉద్యోగి మంగళవారం నాడు ఏసీబీ వలలో చిక్కా డు. ఇందుకు సంబం ధించిన వివ రాలు ఈ విధంగా ఉన్నాయి. ఒక ఇంటి నెంబర్ కోసం పెద్ద మొత్తంలో డబ్బు డిమాండ్ చేయ డంతో బాధి తులు ఏసీబీ అధి కారులను ఆశ్రయిం చారు. తాం దూరు మున్సిపల్ కార్యాలయంలో ఒక సెక్షన్ లో పని చేస్తున్న రమేష్ అనే వ్యక్తి ఒక ఇంటి నెంబర్ కోసం పదిహేను వేల రూపాయలు లంచం డిమాండ్ చేశారు.బాధితుడు అంత పెద్ద మొత్తం ఇచ్చుకునే స్థోమత లేకపోవడం తో ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు.బాధితుని ఫిర్యాదు మేరకు రంగారెడ్డి ఏసీబీ,డీఎస్పీ ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో పకడ్బందీగా స్కెచ్ వేశారు.వారి స్కెచ్ మేరకు బాధితుల నుంచి రమేష్ పదిహేను వేల రూపాయలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఈ మేరకు రమేష్ కుమార్ ను ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు.ఇదిలావుండగా మున్సిపల్ కమిషనర్ విక్రమ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకే రమేష్ కుమార్ డబ్బులు తీసుకున్నట్లు తెలుస్తోంది.ఏదేమైనప్పటికీని బడా నేతల ప్రోద్బలం తో విక్రమ్ కుమార్ రెడ్డి తప్పించుకోగా ఎట్టకేలకు రమేష్ కుమార్ ఏసీబీ వలలో చిక్కుకున్నారు.ఈ మేరకు రమేష్ కుమార్ పై ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పండుగలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి

## – షాద్‌నగర్ రూరల్ సీఐ నర్సయ్య




కొందుర్గు, మేజర్ న్యూస్(ఆగస్టు19): పండుగలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని షాద్‌నగర్ రూరల్ సీఐ నర్సయ్య సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో శాంతి కమిటి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ నర్సయ్య మాట్లాడుతూ గత సంవత్సరం కొందుర్గు మండలంలో మొత్తం 120 వినాయక విగ్రహాలను ఏర్పాటు చేశారని, వినాయక మండపాల ఏర్పాటు కోసం నిర్వాహకులు తప్పని సరిగా పోలీసుల అనుమతి తీసుకోవాలని, మండపాల వద్ద తప్పని సరిగా రెండు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని, వినాయక మండపాల ఏర్పాటుకు అన్ని నాణ్యమైన వస్తువులనే వాడాలని, ప్రస్తుత వర్షాకాలం దృష్ట్యా వర్షం పడితే, మండపంలో నీళ్లు నిలువకుండా, గాలి వీచినప్పుడు ఇబ్బంది కలుగకుండా ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. విద్యుత్ కనెక్షన్లు, లైట్ల ఏర్పాటుకు నాణ్యమైన పరికరాలను వినియోగించాలని, మైక్‌ను ఉదయం 6గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు మాత్రమే పెట్టాలని, మండపాల వద్ద వాలంటీర్లు లేదా నిర్వాహకులు తప్పని సరిగా రాత్రి సమయాల్లో నిద్రించాలని, కొత్త వ్యక్తులు కనిపిస్తే, వెంటనే తమకు సమాచారం అందజేయాలని సూచించారు. డిజేలకు అనుమతి లేదని, నిర్వాహకులు తమకు ఇచ్చే సమాచారం అధారంగా తాము పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేస్తామని, మూడు రోజులు, ఐదు రోజులు, తోమ్మిది రోజులు, పదకోండు రోజుల్లో నిమజ్జనం చేస్తే, ఆ విధంగా తాము పోలీసులను ఏర్పాటు చేస్తామని, నిమజ్జన సమయంలో మద్యం తాగవద్దని, సాంప్రదాయ బద్దంగా పూజలు నిర్వహించాలని సూచించారు. స్థానిక ఎస్సై ఎల్ రవీందర్ నాయక్ మాట్లాడుతూ యువత మత్తుకు బానిసలు కావద్దని, ప్రస్తుతం ప్రపంచాన్ని, డ్రగ్స్, సైబర్ నేరాలు వణికిస్తున్నాయని, కొందుర్గు మండలంలో గత 6 నెలల్లో 12 సైబర్ నేరాలు నమోదు అయ్యాయని, పెట్టుబడులు, ఉద్యోగాల పేరిట సైబర్ నేరగాళ్లు ఉచ్చులోకి లాగి, మోసం చేస్తున్నారని, డిజిటల్ అరెస్ట్ అంటూ ఏమి ఉండదని, పోలీసులు ఫిజికల్‌గానే అరెస్టు చేసి, జడ్జి ఎదుట హాజరు పరుచడం జరుగుతుందని, ఓటీపీలు ఎవరికి చెప్పవద్దని, సులభంగా డబ్బులు ఎవరికి రావని, డబ్బుల కోసం కష్టపడాల్సిందేనని అన్నారు. యువత ఎక్కువగా సోషల్ మీడియా, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్‌లకు అలవాటు పడుతున్నారని, వీటి వల్ల సమయం వృథా చేసుకోవడం తప్పా, ఎలాంటి ఉపయోగాలు లేవని అందువల్ల వీటిని ఎక్కువగా ఉపయోగించుకోవద్దని సూచించారు. సమావేశానికి హజరైన పలువురు మాట్లాడుతూ వినాయక నిమజ్జనం చేసే రోజుల్లో వైన్ షాపుల బంద్‌తో పాటు గ్రామాల్లో విచ్చల విడిగా ఉన్న బెల్టు షాపులను మూయించాలని, దీని వల్ల మద్యం దొరకకపోతే, ఉరేగింపులో ఎలాంటి సమస్యలు రావాని, ఈ దిశగా చర్యలు తీసుకోవాలని కోరగా, నిమజ్జనం రోజున అన్ని గ్రామాల్లోని బెల్టు షాపులను మూయిస్తామని పోలీసులు తెలిపారు. సమావేశంలో ఇంఛార్జి ఎంపిడివో ఎం గణపతి, ట్రాన్స్‌కో ఏఈ రవికుమార్, ఎస్సైలు రవీందర్ నాయక్, జి బాలస్వామి, ఏఎస్సై చత్రు నాయక్, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, వివిధ పార్టీల నాయకులు కె శ్రీశైలం, చెక్కల గోవింద్, ప్రవీణ్‌కుమార్, ప్రశాంత్, కె జహంగీర్, రుక్మద్దీన్, ఈసరి లింగం, మధు, అన్ని గ్రామాల పంచాయితి కార్యదర్శులు పాల్గొన్నారు.

## కమ్యూనికేషన్ అండ్ జర్నలిజంలో గోల్డ్ మెడల్ సాధించిన చిన్న మంగళారం విద్యార్థి వల్లూరి నవనీత

మొయినాబాద్ మేజర్ న్యూస్ (ఆగస్టు 19 ) చిన్నతనం నుండే సమాజ అభివృద్ధిలో తన వంతు బాధ్యతగా ఏదో ఒకటి చేయాలి చదవాలి అనే దృఢ సంకల్పంతో విద్యార్థి దశలో ఉండే నిర్ణయించుకున్న వల్లూరి నవనీత ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి కమ్యూనికేషన్ అండ్ జర్నలిజం విభాగంలో గోల్డ్ మెడల్ సాధించడం గర్వంగా ఉందన్నారు మొయినాబాద్ మండల పరిధిలోని చిన్న మంగళారం గ్రామానికి చెందిన పల్లూరి నవనీత తండ్రి వల్లూరి నరసింహ సుశీల కూతురు విద్యార్థి దశనుండే ఏదో ఒకటి సాధించాలన్న ధ్రువ సంకల్పంతో ఉస్మానియా విశ్వవిద్యాలయంలో మాస్ కమ్యూనికేషన్ అండ్ జర్నలిజం విద్యను అభ్యసించి గోల్డ్ మెడల్ సాధించింది మంగళవారం ఉస్మానియా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సర్ కుమార్ మేలుగారం తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఇస్రో చైర్మన్ డాక్టర్ వి నారాయణ చేతుల మీదుగా ఎందరో మహనీయులను గౌరవించిన వేదికపై గోల్డ్ మెడల్ అందుకున్నారు ఈ సందర్భంగా నవనీత మాట్లాడుతూ ఎందరో మహనీయులు ఈ వేదికపై వారి గౌరవానికి తగ్గట్టుగా మెడల్స్ పొందారు అలాంటి వేదికపై



జర్నలిజంలో నేను గోల్డ్ మెడల్ సాధించడం గర్వంగా ఉందని అన్నారు ఇంకా ఉన్నత స్థాయికి సమాజాభివృద్ధికి తన వంతు బాధ్యత నిర్వహిస్తానని తెలిపారు.

## బాధిత కుటుంబానికి రూ. 3లక్షల సిఎంఆర్ఎఫ్ ఎల్ఓసి అందజేత



మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 19): మాడ్గుల మండలం కొల్కులపల్లి గ్రామానికి చెందిన గుర్రం సంతోభ గతకొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ హైద్రాబాద్ నీమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నది. ఈ మేరకు పేద కుటుంబానికి చెందిన ఆమె వెద్యంకు అయ్యే ఖర్చులను ప్రభుత్వం ద్వారా మంజూరుచేయించాలని బాధితురాలి కుటుంబీకులతో కలిసి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి విన్నపించడం జరిగిందని మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి తెలిపారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే గుర్రం సంతోభ వైద్యానికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 3లక్షల రూపాయలను మంజూరుచేయించి అట్టి ఎల్ఓసిని మంగళవారం హైద్రాబాద్‌లోని తన నివాసంలో బాధితురాలి కుమారుడు గుర్రం శివకు అందజేసినట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షులు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నియోజకవర్గంలోని అన్ని మండలాల పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా లక్షల రూపాయల నిధులు మంజూరుచేయిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాధితురాలి కుటుంబీకులతో పాటు నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నట్లు ఏఎమ్‌సి మాజీ చైర్మన్ కిషన్‌రెడ్డి వెల్లడించారు.

## పాముకాటుకు గురైన ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు

★ఆసుపత్రిలో పరామర్శించి మనోధైర్యం కల్పించిన కడ్తాల్ మాజీ సర్పంచ్ ఎల్.ఎన్.రెడ్డి



కడ్తాల్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 19): కడ్తాల్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కేశని యాదయ్య ఈనెల 18న సాయంత్రం తన వ్యవసాయపొలం వద్ద ప్రమాదవశాత్తు పాముకాటుకు గురయ్యాడు. విషయం తెలుసుకున్న ఆయన కుటుంబీకులు స్థానికంగా ఉన్న ఆసుపత్రికి తరలించగా ప్రాథమిక చికిత్స అనంతరం అక్కడి వైద్యుల సిఫారస్ మేరకు కుటుంబీకులు యాదయ్యను హైద్రాబాద్ ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కడ్తాల్ మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి మంగళవారం ఉస్మానియా ఆసుపత్రికి చేరుకొని చికిత్స పొందుతున్న యాదయ్యను పరామర్శించి ఆయన ఆరోగ్యపరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా కేశని యాదయ్య ఆరోగ్యపరిస్థితిపై ఆందోళన చెందాల్సిన పనిలేదని, ప్రాణాపాయం ఏమిలేదని వైద్యులు వివరించారని వివరించారు. ఈ సందర్భంగా లక్ష్మినర్సింహ్మారెడ్డి మాట్లాడుతూ ప్రమాదవశాత్తు పాముకాటుకు గురైన ముదిరాజ్ సంఘం అధ్యక్షులు యాదయ్య ఎలాంటి భయాందోళనకు లోపుకాకుండ కాటువేసిన పామును తానే చంపి వైద్యుల వద్దకు తెచ్చి చూపించడం అభినం ధణీయమన్నారు.పాముకాటుకు గురైన వ్యక్తి భయపడకుండా ధైర్యంగా ఉండడం చాలా ముఖ్యమన్నారు. రైతులు వ్యవసాయ పొలాలలో పనులు చేసేటప్పుడు జాగ్రత్తలు వహించాలని సూచించారు.కడ్తాల్ మండల కేంద్రంలో పాముకాటు విరుగుడు మందు అందుబాటులో లేకపోవడంతో ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు లక్ష్మినర్సింహ్మారెడ్డి విచారం వ్యక్తం చేశారు.ఈ మేరకు ప్రభుత్వం వెంటనే స్పందించి సరైన ఏర్పాట్లు చేయాలని ఆయన కోరారు.

### ఏసీబీకి చిక్కిన అవినీతి చేపలు

# ఆమనగల్లు తాసిల్దార్

**మొదటిపేజీ తరువాయి...** ఆమనగల్లు మండలంలోని ఓ గ్రామంలో 22 ఎకరాల భూమిని ఎన్నారై శివశంకర్ రెడ్డి బంధువులు కొనుగోలు చేశారు. కాగా ఆ భూమి తమ అమ్మమ్మ పేరుపై ఉన్నది ,భూమిని తన పేరుపై రైతు పట్టాదారు పాసుపుస్తకం లో జెండర్ సవరణ కోసం తాసిల్దార్ లలితను, మధ్యవర్తి ఫిర్యాదుదారుడైన మధు ఆశ్రయించాడు. అందుకు రూ .50 వేలు తహసిల్దార్ లంచం డిమాండ్ చేసింది. ధరణి ఆపరేటర్ ద్వారా డిమాండ్ చేసిన డబ్బును జూలై 29న ముట్ట చెప్పారు. అయినప్పటికీ పాస్ పుస్తకంలో సవరణ జరగలేదు. దీంతో మళ్లీ తాసిల్దారును ఆశ్రయించగా తహసిల్దార్ లలిత రూ .50 వేలు, సర్వే రవి రూ.50 వేలు డిమాండ్ చేశారు. దీంతో బాధితుడు రెండు వారాల క్రితం ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. అధికారుల ఆదేశానుసారం ఫోన్ సంభాషణ ద్వారా పక్కాగా ఆధారాలు సేకరించి ఏసీబీకి అందించారు. దీంతో మంగళవారం ఏసీబీ డిఎస్పి శ్రీధర్ ఆధ్వర్యంలో 16 మంది అధికారుల టీం తాసిల్దార్ కార్యాలయంలో సోదాలు నిర్వహించింది. కందుకూరు ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి సమక్షంలో రికార్డులను పరిశీలించి అవినీతి వాస్తవమేనని గుర్తించారు. దీంతో తాసిల్దార్ లలిత, సర్వేయర్ రవి లపై కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. అరెస్టు చేసిన ఇద్దరిని హైదరాబాద్ ఏసీబీ కోర్టులో హాజరుపరచనున్నట్లు డిఎస్పి శ్రీధర్ తెలిపారు. ఎవరైనా ఉద్యోగులు ,అధికారులు లంచాలు అడిగితే ఏసీబీకి 1064 కు సమాచారం అందించాలని డిఎస్పి సూచించారు. కాగా తాసిల్దార్ లలిత, కార్యాలయం కొందరు సిబ్బంది పెద్ద ఎత్తున అక్రమాలకు పాల్పడ్డారని పనులపై వచ్చిన పలువురు బాధితులు ఏసీబీ అధికారులకు తెలుపగా వాటిపై విచారణ జరుపుతామన్నారు.

## మెడలో పసుపుకొమ్ము కట్టి.. వాడుకొని వదిలేశాడు

### న్యాయం కొరకు ప్రియుడి ఇంటిముందు యువతి బైటాయింపు



నందిగామ, మేజర్‌న్యూస్ (ఆగస్టు 19): 21యేండ్ల యువతిని ఓ ప్రబుద్ధుడు పెళ్లి చేసుకుంటానని నమ్మించి.. మెడలో పసుపుతాడు కట్టి వాడుకొని వదిలేయడంతో ఆ యువతి న్యాయం కొరకు ప్రియుడి ఇంటి బైటాయించిన ఘటన నందిగామ మండల కేంద్రంలో మంగళవారం వెలుగుచూసింది. బాధితురాలు ప్రవళిక (21) కథనం మేరకు నందిగామ గ్రామానికి చెందిన కొమ్ము గణేష్ (20) తాను ప్రేమించుకున్నామని, పెళ్లి చేసుకుంటానని తనను నమ్మించి మెడలో పసుపు కొమ్ము తాడు కట్టాడని, గత కొన్నేళ్లుగా వాడుకొని ఇప్పుడు పెళ్లి చేసుకోనంటున్నాడని ఆరోపిస్తూ న్యాయం కొరకు సదరు యువకుడి ఇంటిముందు బైటాయించింది. తనకు న్యాయం జరిగే వరకు ఇక్కడి నుండి కదిలేది లేదని వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ప్రేమికుడి ఇంటి ముందు బైఠాయించింది. జరిగిన ఘటనపై గణేష్‌ను స్థానికులు వివరాలు అడుగగా తాను ప్రేమించింది వాస్తవమేనని, చదువు పూర్తి అయ్యాక పెళ్లి చేసుకోవడానికి నాకు కొంత గడువు ఇవ్వమని చెప్పినా వినకుండ ఆమె నన్ను బజారుకిడ్చిందని, ఇప్పుడు పెళ్లి చేసుకోనని చెప్పుకొచ్చినట్లు తెలిపారు..ఇదిలా ఉండగా సదరు యువతికి జరిగిన అన్యాయంపై సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్‌ను వివరణ కోరగా యువతి ఫిర్యాదు చేసి కేసువద్దని ఇచ్చిన ఫిర్యాదును అప్పుడే వెనక్కి తీసుకుందని తెలిపారు. కాగా ప్రియుడి ఇంటి ముందు యువతి న్యాయపోరాటానికి ముగింపు ఎలా ఉంటుందన్న విషయం తేలాల్సివుంది.

## తొర్రూర్ గ్రామం బొడ్రాయి పండుగ కార్యక్రమంలో ప్రత్యేక పూజలో పాల్గొన్న టీయూఎఫ్ నాయకులు



తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( ఆగస్టు 19) : తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి తొర్రూరు గ్రామంలో బొడ్రాయి పండుగ, రేణుక ఎల్లమ్మ బోనాల పండుగ సందర్భంగా మంగళవారం తుర్కయంజాల్ మున్సిపల్ అధ్యక్షులు అందేకార్ బాబూలాల్ పిలుపుమేరకు ఉద్యమకారులు బొడ్రాయి పండుగకు హాజరై ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో టీ యూ ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జెనిగె విష్ణువర్ధన్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కొంతం యాది రెడ్డి,రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కారింగుల నరేందర్ గౌడ్, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నియోజకవర్గం కన్వీనర్ నక్క జంగయ్య గౌడ్, పెద్ద అంబర్పేట్ మున్సిపల్ అధ్యక్షుడు జోర్క రామ్ ముదిరాజ్ పాల్గొన్నారు.

# రైతులకు సమస్యలు లేకుండా ప్యాడి కొనుగోలు



- అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి సూచనలు
- 14 కేంద్రాలు, తూకం యంత్రాలు, తేమ కొలిచే పరికరాలు, షెడ్లు, తాగునీటి సౌకర్యాలతో రైతుల కోసం పూర్తి ఏర్పాట్లు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఆగస్టు 19):** రాబోయే ఖరీఫ్ సీజన్ 25-26 కోసం రైతుల నుండి ప్యాడి కొనుగోలు ప్రక్రియ సజావుగా జరగాలని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి సూచించారు. మంగళవారం ఆయన ఛాంబర్‌లో ప్యాడి యాక్షన్ ప్లాన్ పై సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, రైతులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్యాడి విక్రయించగల విధంగా సంబంధిత అధికారులు అన్ని ఏర్పాట్లు సమీకరణతో చేయాలి. ముఖ్యంగా, జిల్లాలో 14 ప్యాడి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం, కొనుగోలు కేంద్రాలలో తూకం యంత్రాలు, తేమ కొలిచే పరికరాలు, షెడ్లు, తాగునీటి సౌకర్యాలు, మిల్లుల వద్ద గన్నీలు, మరియు రవాణా వాహనాలు సిద్ధంగా ఉంచడం వంటి అంశాలను కఠినంగా పర్యవేక్షించాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ మార్కెటింగ్ శాఖ అధికారులకు ప్యాడి కేంద్రాల్లో రైతులకు అవగాహన కల్పించి, క్రమపద్ధతిలో టోకెన్ల జారీ చేయమని సూచించారు. సివిల్ సప్లైస్ శాఖ అధికారులు మిల్లర్లతో సమన్వయం చేస్తూ ప్యాడి రవాణా, నిల్వలో ఎటువంటి సమస్యలు రాకుండా చూడమని ఆదేశించారు. వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు ముందస్తు సూచనలు ఇస్తూ, తేమ శాతం 17 శాతం లోపు, ప్యాడి మాత్రమే తీసుకురావడం వల్లే నష్టం తగలకుండా ఉంటుందని గుర్తు చేశారు. సమీక్షా సమావేశంలో పౌరసఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ఎల్. సుగుణ బాయి, పౌర సరఫరాల శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ, మార్కెటింగ్, జిల్లా సహకార శాఖ అధికారులు పాల్గొన్నారు.

# 163 శాతం ప్రాధాన్యతా రంగ రుణ సాధన

## - మేడ్చల్ జిల్లా బ్యాంకుల ప్రతిభకు ఆర్బీఐ, నాబార్డ్ అభినందనలు



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఆగస్టు 19):** 2025 జూన్ 30తో ముగిసిన త్రైమాసికానికి గాను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ శివ ప్రసాద్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సమన్వయ కమిటీ, జిల్లా స్థాయి రివ్యూ కమిటీ సమావేశం కలెక్టరేట్‌లోని ప్రజావాణి సమావేశ మందిరంలో మంగళవారం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా వ్యాప్తంగా ప్రాధాన్యతా రంగ రుణాల కింద లక్ష్యానికి 163 శాతం సాధన నమోదైంది. ఈ విజయంపై ఆర్బీఐ ఎల్డిఓ ఎం.జెడ్. రెహమాన్, నాబార్డ్ డీడీఎం అఖిల్ పున్నా అన్ని బ్యాంకులు, లైన్ విభాగాలను అభినందించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, “2025-26 ఆర్థిక సంవత్సరానికి విధించబడిన లక్ష్యాలను కూడా ఇదే ఉత్సాహంతో, మరింత సమన్వయంతో సాధించాలి. బ్యాంకులు, లైన్ విభాగాలు రైతులు, చిన్న వ్యాపారులు, విద్యార్థులకు మరింత సహకారం అందించాలి” అని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వ్యవసాయ రుణాలు, ఎంఎస్ఎంఈ, గృహ ఋణాలు, విద్యా రుణాలు వంటి ప్రాధాన్యతా రంగ రుణాల సాధన, పనితీరు, ప్రభుత్వ ప్రాయోజిత పథకాల అమలు, బకాయిల వసూళ్లు, సీడీ నిష్పత్తులపై విస్తృత సమీక్ష చేపట్టారు.

ఈ సమావేశంలో జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ శివ ప్రసాద్, డిఆర్డీవో కాంతమ్మ, డిఆర్డీఏ డిపిఎం విలాస్ రావు, డిఐసీ ఈఈ కె. రఘునాథ్, కేవీఐసీ, కేవీఐబీ అధికారులు, పీఎంఎఫ్ఎంఈ పీవో అమర్ సింగ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాబు మోసెస్, నాబార్డ్ ఏఐఎఫ్ ఇన్‌చార్జ్ ఎం. భుజంగ రావు, జిల్లా ఎఫెల్సీ కౌన్సిలర్ సుధాకర్, మెప్మా పీడీ విజయలక్ష్మి, అనిల్, గిరిజన సంక్షేమ అధికారి, వ్యవసాయ శాఖ ఎడియే వి. రాంరెడ్డి, డివిఏహెచ్వో ఏడీ ప్రభు తదితర విభాగాల అధికారులు, ఉద్యోగులు, అన్ని బ్యాంకుల జిల్లా కంట్రోలర్లు, కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.



# కబ్జా కోర్ల చేతుల్లో ప్రభుత్వ భూములు

## - రెవెన్యూ సిబ్బంది నిర్లక్ష్యం



**మేడ్చల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 19):** ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని రావల్‌కోల్ గ్రామంలో మైసమ్మకుంట చెరువు అలుగు మార్గం కబ్జా కోర్ల బారిన పడింది. చెరువులో నుంచి వచ్చే నీటి ప్రవాహాన్ని అడ్డుకుంటూ చెరువు ఎఫ్‌టీఎల్ బఫర్ జోన్‌లో అక్రమంగా కట్టిన వెంచర్ ప్రహరీ గోడ కారణంగా నీరు రైతుల పొలాల్లోకి చేరి పంటలు పూర్తిగా నాశనమవుతున్నాయి. ఈ సమస్యపై బాధిత రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎల్లంపేట మున్సిపల్ కమిషనర్ నిత్యానందును కలిసి, ప్రహరీ గోడను సర్వే చేసి హద్దులు వేసి తక్షణమే కూల్చివేయాలని డిమాండ్ చేశారు. రైతులకు న్యాయం జరగకపోతే సమస్యను హైదరాబాదు వరకు తీసుకువెళ్తామని హెచ్చరించా రు. అక్రమ ప్రహరీ నిర్మాణానికి ఎలాంటి అధికార అనుమతులు లేవని రైతులు ఆరోపించారు. అయితే రెవెన్యూ సిబ్బంది మాత్రం చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారని రైతులు మండిపడ్డారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎల్లంపేట మున్సిపల్ బీజేపీ అధ్యక్షుడు ఎ. శ్రీశైలం యాదవ్, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి హరి బాబు రెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షురాలు పుష్ప పల్లారెడ్డి, శ్రీనివాస్, రామచంద్రారెడ్డి, మహేందర్ యాదవ్, సురేందర్ రెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..

- ఎంపీడీవో రామకృష్ణ నాయక్



వర్షానికి కూలిన ఇల్లును పరిశీలిస్తున్న ఎంపీడీవో

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 19):భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కుల్కచర్ల ఎంపీడిఓ రామకృష్ణ నాయక్ అన్నారు. మంగళవారం కుల్కచ ర్ల మండల పరిధిలోని కామన్ పల్లి గ్రామం లో కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షా లతో పాక్షికంగా కూలి పోయిన ఇంటిని పరిశీలించారు. అనంత రం స్థానిక పాఠ శాల ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ... మట్టితో కట్టిన ఇండ్లు, పాత నివాసాల్లో ఉన్న వారిని ఇతర ప్రాంతాలలో ఉండేలా అవగాహన కల్పించాలని సూచించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి శైలజ రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన బుయ్యని శ్రీనివాస్ రెడ్డి



నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న శ్రీనివాస్ రెడ్డి

**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 19):** కుల్కచర్ల మండల సాక్షి దినపత్రిక రిపోర్టర్ విజయ్ కుమార్, సావిత్రిల రిసెప్షన్ వేడుకకు ఆర్బిఓఎల్ ఎండి బుయ్యని శ్రీనివాస్ రెడ్డి హాజరై నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం ....



**బొంరాస్ పేట్, మేజర్ న్యూస్ (ఆగస్టు 19):** ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా బొంరాస్ పేట్ మండల కేంద్రము లో మండల ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ కమిటీ ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందడానికి వచ్చిన గర్భిణీ, బాలింతలు,వృద్ధులు రోగులకు, ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షుడు రవికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో పండ్లు, బ్రెడ్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ హేమంత్ కుమార్, ఫోటోగ్రఫీ గౌరవ అధ్యక్షుడు ప్రతాప్ కుమార్, సలహాదారుడు సాధిక్ పాష , కమిటీ సభ్యులు మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# మైసమ్మ తల్లి అందరిని చల్లగా చూడాలి : ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

## - కేశంపేటలో ఘనంగా బోనాల పండుగ







కేశంపేట, మేజర్‌న్యూస్ (ఆగస్టు 19): మైసమ్మ తల్లి అందరిని చల్లగా చూడాలి..ప్రజలందరు సుఖసంతోషాలతో జీవించే విధంగా దీవించాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వేడుకున్నారు. కేశంపేట మండల కేంద్రంలో మంగళవారం ప్రజలు నిర్వహించిన చెర్లమైసమ్మ బోనాల పండుగలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. గ్రామ దేవతలకు ప్రజలు భక్తిశ్రద్దలతో బోనాల పండుగను జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని ఎమ్మెల్యే అన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని బొడ్రాయి వద్ద ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించి, చెర్లమైసమ్మ తల్లిని దర్శించుకున్నారు. అనంతరం గ్రామంలో యువత వేర్వేరుగా చెర్లమైసమ్మ తల్లికి తొట్టెళ్లను బ్యాండు మేళాలతో ఊరేగింపుగా తీసుకువెళ్లారు. ఉదయం గ్రామంలో యాదవ కులస్థులు చౌడమ్మ దేవతకు బోనాల పండుగను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి తాండ్ర విశాలశ్రావణ్‌రెడ్డి, కొత్తూరు మాజీ ఎంపిపి శివశంకర్‌గౌడ్, కాంగ్రెస్ నాయకులు జగదీశ్వర్, శ్రావణ్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, బాబర్‌ఖాన్, తిరుపతిరెడ్డి, ఇబ్రహీం, శ్రీకాంత్‌రెడ్డి, అందెమోహన్, రూప్లానాయక్, అనసూయమ్మ, గిరియాదవ్, తుమ్మల గోపాల్, పర్వతాలు, పెంటయ్య, శ్రీకాంత్‌రెడ్డిలతో పాటు ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ రాయితీతో రైతులందరికి యూరియా అందుబాటులో ఉంచాలి

▶▶ సింగిల్‌విండో, రైతుఆగ్రోసేవా కేంద్రాల్లో రాయితీపై లభించే యూరియా అందుబాటులో లేక రైతులు ప్రైవేటు డీలర్లను ఆశ్రయిస్తున్నారు

▶▶ మండల రైతులకు యూరియా కొరత లేకుండ చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యేకు ఏఎంసి మాజీ చైర్మన్ వినతి

▶▶ స్పందించిన ఎమ్మెల్యే వెంటనే రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయాలని జిల్లా వ్యవసాయాధికారికి ఆదేశాలు : వివరాలు వెల్లడించిన ఏఎంసి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 19): ప్రభుత్వం రాయితీతో సింగిల్‌విండో, రైతు ఆగ్రోసేవా కేంద్రాల ద్వారా సరఫరా చేసే యూరియా మాడ్గుల మండల రైతులకు అందుబాటులో లేక ఇబ్బందులు పడుతున్నట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఆమనగల్లు వ్యవసాయమార్కెట్‌కమిటి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి అన్నారు. సింగిల్‌విండొ, రైతు ఆగ్రోసేవా కేంద్రాలలో ప్రభుత్వ రాయితీతో రైతుకు 270 రూపాయలలోపు లభించే యూరియా బస్తా ప్రైవేటు డీలర్ల వద్ద 370 రూపాయల నుండి 400 రూపాయల పైచిలుకు డబ్బులు వెచ్చించాల్సి వస్తున్నదని, మండల వ్యవసాయాధికారి మాత్రం రాయితీతో సరఫరా చేసే యూరియా నిల్వలు అందుబాటులో లేకున్నాగాని ప్రైవేటు డీలర్ల వద్ద ఉన్న యూరియాను అందుబాటులో ఉన్నట్లు ప్రకటించడం సబబు కాదని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు మాడ్గుల మండలంలో ఎక్కువశాతం రైతులు పత్తి, వరిపంటలు సాగుచేసినందున వారి అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వ రాయితీతో కూడిన యూరియా కొరత లేకుండ చూడాలని మంగళవారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని కలిసి విన్నపించినట్లు బికెఆర్ తెలిపారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మండల రైతులకు సరిపడా యూరియా నిల్వలను సింగిల్‌విండోతో పాటు రైతు ఆగ్రోసేవా కేంద్రంకు సరఫరా చేసేలా జిల్లా వ్యవసాయాధికారిని ఆదేశించినట్లు ఏఎంసి మాజీ చైర్మన్ వెల్లడించారు.

# సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : రాజీవ్ మిశ్రా








తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( ఆగస్టు 29) : సైబర్ నేరాల పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలని బ్యాంక్ ఆఫ్ ఇండియా ఈడీ రాజీవ్ మిశ్రా అన్నారు. మంగళవారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని ఇంజాపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో గ్రామస్థాయి జన సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బ్యాంక్ ఆఫ్ ఇండియా ఈడీ రాజీవ్ మిశ్రా, ఫీల్డ్ జనరల్ మేనేజర్ మనోజ్ కుమార్ శ్రీ వాస్తవ, తెలంగాణ జోన్ అధికారి ముఖేష్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత ప్రభుత్వం, ఆర్థిక మంత్రిత్వ శాఖ, ఆర్థిక సేవల విభాగము ఆదేశానుసారం పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు సామాజిక భద్రత కల్పించడమే లక్ష్యంగా బ్యాంక్ ఆఫ్ ఇండియా గ్రామ పంచాయితీలలో శిబిరాల నిర్వహిస్తుందని తెలిపారు. బీసీ ద్వారా అకౌంట్, బ్యాంకు ఖాతా తెరిచే స్టాల్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదే విధంగా కే వై సీ అప్డేట్ చేసే స్టాల్, సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల మహాధర్నాను విజయవంతం చేయాలి

★పీఆర్‌టీయు టీఎస్ మండల అధ్యక్ష,కార్యదర్శులు సత్యనారాయణరెడ్డి,దేవేందర్ నాయక్




కందుకూరు, మేజర్‌న్యూస్( ఆగస్టు 19): సెప్టెంబర్ 1న ఉపాధ్యాయులు మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పీఆర్‌టీయు టీఎస్ మండల అధ్యక్ష,కార్యదర్శులు సత్యనారాయణరెడ్డి,దేవేందర్ నాయక్‌లు పిలుపునిచ్చారు. పెన్షన్ విద్రోహ దినం పురస్కరించకుని సెప్టెంబర్ 1 సీపీఎస్ రద్దు మహాధర్నాను కార్యక్రమంలో భాగంగా మంగళవారం గౌరవాధ్యక్షులు బుచ్చయ్య, కాంప్లెక్స్ జీహెచ్‌ఎం అంజయ్య,కవితల ఆధ్వర్యంలో మండల విద్యాధికారి నర్సింహ చేతుల మీదుగా గోడపత్రిక విడుదల చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... ఉపాధ్యాయ, ఉద్యోగులు ధర్నాలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వినోద్, రామ్‌రెడిడ, శ్రీనివాస్, చంద్రశేఖర్, రామలింగారెడ్డి, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎల్లమ్మ తల్లి బోనాల పండుగ



కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఆగస్టు 19): మండలంలోని కొత్తగూడలో మంగళవారం ఎల్లమ్మ తల్లి భోనాల వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆడపడుచులు భక్తిశ్రద్ధలతో భోనాలు ఎత్తుకుని దేవాలయానికి వెళ్లి అమ్మవారికి భోనం నైవేద్యం సమర్పించారు.డప్పు వాయిద్యాలు, పోతురాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలతో అలరించారు. కార్యక్రమంలో నాయకులు గ్రామస్తులు బొక్క సంజీవరెడ్డి, బొక్క భూపాల్‌రెడ్డి, సౌడపు శేఖర్ గౌడ్, సామ ప్రకాష్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు రాయిచెట్టు యాదయ్య, సాధ మల్లారెడ్డి, మాజీ ఎంపీటీసీ బొక్క జ్యోతి, హన్మంత్‌రెడ్డి, ఎండి ఖదీర్, శంకర్ గౌడ్, బొక్క దీక్షిత్‌రెడ్డి, కుమ్మరి కృష్ణయ్య, బొక్క దేవేందర్‌రెడ్డి,తాల్ల నరేందర్ ముదిరాజ్, బొక్క రాజశేఖర్‌రెడ్డి, లక్ష్మీపతిగౌడ్, ముత్యంరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, శివారెడ్డి, రాజమల్లారెడ్డి, పాండు రంగారెడ్డి, సుధాకర్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి, కృష్ణయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నాయిబ్రహ్మణ సంఘం భవనంకు స్థలం కేటాయించాలి

తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేసిన నాయిబ్రహ్మణులు



మంచాల, మేజర్ న్యూస్ (ఆగస్టు 19) : మండల కేంద్రంలో నాయిబ్రహ్మణ సంఘం భవనంకు స్థలం కేటాయించాలని కోరుతూ మండల నాయిబ్రహ్మణులు మంగళవారం తహసీల్దార్ ఎంవివి ప్రసాద్‌ను కలిసి వినతిపత్రం అందించారు. ఈ మేరకు సంఘం మండల అద్యక్షులు అశ్వాల బాల్‌రాజ్ , గౌరవ అద్యక్షులు ఎన్నుదుల సురేష్‌లు మాట్లాడుతూ..ప్రతి నెల సంఘం సమావేశం ఏర్పాటు చేసుకోవడానికి సొంత భవనం లేకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందని తెలిపారు. కావునా మాకు సొంత భవనం నిర్మాణానికి స్థలం కేటాయించాలని తహసీల్దార్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి అశ్వాల వెంకటేష్, కోశాధికారి దేవరకొండ రమేష్, ఉపాద్యక్షులు ఆమంచ జగన్, మండల చైర్‌పర్సన్ మడుపు వెంకటేష్, నాయకులు అశ్వాల నరసింహ,ఎన్నుధుల మహేష్, అశ్వాల ముత్యాలు, యాదగిరి, రఘు,తరాజు, మడుప బాల్‌రాజ్ పాల్గొన్నారు.

# అనంతగిరి జిల్లాగా పేరు మారుస్తాం...



సమావేశంలో మాట్లాడుతున్న బీజేపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్‌రావు

● వికారాబాద్‌లో బీజేపి పార్టీ బలంగా ఉంది ● పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలి ● బీజేపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు

**వికారాబాద్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 19):** బీజేపి అధికారంలోకి వస్తే వికారాబాద్ జిల్లాను అనంతగిరి జిల్లాగా పేరు మారుస్తామని బీజేపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు అన్నారు. మంగళవారం వికారాబాద్ పట్టనంలోని తేజ ఫంక్షన్ హాల్‌లో జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి ఆద్వర్యంలో నిర్వహించిన బీజేపి పార్టీ కార్యకర్తల సమావేశానికి ఆయన హాజరైనారు. ఈ సందర్భంగా బీజేపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రాంచందర్‌రావు మాట్లాడుతూ... వికారాబాద్ జిల్లాలో బీజేపి పార్టీ బలంగా ఉందని అన్నారు. ప్రతి గ్రామంలో బీజేపి నాయకులు పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేయాలన్నారు. అదేవిధంగా కాంగ్రెస్‌పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలయాపని చేస్తున్న విధానాన్ని ప్రజలకు వివరించాలన్నారు.

వికారాబాద్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులకు కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే నిధుల ద్వారానే జరుగుతున్నాయే తప్పా రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి నిధులు సమకూర్చడం లేదని మండిపడ్డారు. గత వారం రోజుల నుండి కురుస్తున భారీ వర్షాల కారణంగా రైతుల పంటల నష్టపోయినప్పటికి ఇప్పటి వరకు ఏ ఒక్క కాంగ్రెస్ నాయకులు బరోసానివ్వకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఎన్నికల సమయంలో కల్లబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలను తప్పుదోవ పట్టించడం జరుగుతుందన్నా రు. ఎన్నో విధాలుగా ప్రజలను మోసం చేస్తున్నా కాంగ్రెస్ పార్టీ నాయకులకు త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో బుద్ది చెప్పడం ఖాయమని అన్నారు. అదేవిధంగా బీసీ రిజర్వేషన్‌ను ప్రధానీ మోదీ అడ్డుకుంటున్నారని సీఎం రేవంత్ రెడ్డి బూటకపు మాటలు చెప్పి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. బీసీ రిజర్వేషన్‌పై సీఎం రేవంత్ రెడ్డికి చిత్తశుద్ది లేదన్నారు. ఏనాడు లేని విధంగా కాంగ్రెస్ పరిపాలనలో మళ్లీ యూరియా కోసం రైతులు లైన్‌లలో నిలబడే పరిస్థితి దాపురించిందన్నారు. మంత్రులు కూడా యూరియా అందుబాటులో లేదని చెప్పడం సిగ్గుచేటు అని మండిపడ్డారు. సకాలంలో రైతులకు ఎరువులను అందించే కార్యాచరణ లేకపోవడంతో కాంగ్రెస్ పాలనలో రైతులు ఇబ్బందులకు గురి అవుతున్నారని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి కేవలం రెండు సంవత్సరాలకే ప్రజలకు ఆ పార్టీపై విరక్తి వచ్చిందని ఇక ముందు కాంగ్రెస్ పార్టీ కనుమరుగు అవ్వడం తథ్యం అన్నారు. కాంగ్రెస్ పార్టీ పూర్తి విఫలం అయ్యిందని దీనిని బీజేపి నాయకులు ప్రజలలోకి తీసుకెళ్లాలని సూచించారు. ప్రతి కార్యకర్త గ్రామాలల కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను, రాష్ట్రాన్నికి విడుదల చేస్తున్న నిధుల వివరాలను ప్రజలకు వివరించాలన్నారు. అప్పుడే బీజేపి పార్టీ మరింత బలపడే అవకాశం ఉందన్నారు. అదేవిధంగా రానున్న స్థానిక ఎన్నికల్లో ప్రతి గ్రామంలో బీజేపి నాయకులు గెలువాలని అందుకు గాను ప్రతి ఒక్క నాయకుడు సైనికుడిగా పని చేయాలని అన్నారు. త్వరంలో తెలంగాణ రాష్ట్రంలో డబుల్ ఇంజన్‌సర్కార్ అధికారంలోకి రావడం ఖాయమని దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు ప్రహ్లాద్‌రావు, సదానంద్ రెడ్డి, మాధవరెడ్డి, నియోజకవర్గ కోఆర్డినేటర్ వడ్ల నందు, నాయకులు నవీన్ కుమార్, శివరాజ్, పాండు గౌడ్, కెపి రాజు, రాజేందర్ రెడ్డి, విజయరాజ్, శ్రీనివాస్ రెడ్డి, యాస్కి శిరిష తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షులు రాజశేఖర్‌రెడ్డి



సమావేశంలో పాల్గొన్న బీజేపి పార్టీ నాయకులు, కార్యకర్తలు.

# ధమ్మాయిగూడ-నాగారం రహదారి గుంతలమయం

- వాహనదారుల ఆరాటం
- అధికారులు సమస్యని వెంటనే పరిష్కరించాలి : గాలి సంపత్ యాదవ్
- ఒకట్రెండు రోజుల్లో గుంతలు పూడుస్తామని హెచ్‌ఎండిఏ హామీ

**కీసర, మేజర్ న్యూస్ (ఆగస్టు 19):** ధమ్మాయిగూడ చౌరస్తా నుండి నాగారం వరకు వెళ్లే ప్రధాన రహదారి పూర్తిగా గుంతల మయమై వాహనదారులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోంది. జూలై 30న స్థానికులు అధికారులకు పలు సార్లు మొర పెట్టుకున్నా పెద్దగా స్పందన రాలేదు. పాలకులు, ప్రభుత్వాలు మారుతున్నా రహదారిపై మార్పు లేనట్టే ఉంది.రహదారి దుస్థితి కారణంగా ప్రతిరోజూ భారీ ట్రాఫిక్ జామ్ ఏర్పడుతోంది. సాధారణంగా 10-15 నిమిషాల్లో వెళ్లాల్సిన దారికి ఇప్పుడు 30-45 నిమిషాలు పడుతోంది. ముఖ్యంగా గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాల వలన గుంతలు మరింత ప్రమాదకరంగా మారాయి. తెలియకపోవడంతో పలువురు వాహనదారులు రోడ్డుపై పడిపోయిన ఘటనలు చోటు చేసుకున్నాయి. విద్యార్థులు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో మేడ్చల్ జిల్లా ఎంసీఏ హెచ్‌ఎండిఏ అధికారి విట్టలయ్యను స్థానికులు కలిసి సమస్య వివరించారు. ఆయన సానుకూలంగా స్పందించి, రాబోయే ఒకటి రెండు రోజుల్లో రహదారిపై గుంతలను పూడ్చివేస్తామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు.



**ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు : గాలి సంపత్ యాదవ్**



ఈ సందర్భంగా మున్సిపల్ బీజేపీ నాయకులు గాలి సంపత్ యాదవ్ మాట్లాడుతూ, “ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు వెంటనే చర్యలు తీసుకొని రహదారి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలి” అని డిమాండ్ చేశారు.

# భగు మంటున్న కూర గాయలు...

● వర్షాలు కురియడంతో పెరిగిన ధరలు



పెద్దేముల్ సంతలో విక్రయాలు చేస్తున్న కూరగాయలు(ఫైల్ ఫోటో)

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (అగష్టు 19):** కురుస్తున వర్షాలుకు కూర గాయల ధరలు భగ్గు మంటున్నాయి. మంగళవారం పెద్దేముల్ మండల కేంద్రంలో జరిగిన వారాంతపు సంతలో కూరగాయల ధరలు రెండితలు పెరిగియి. గత వారం టమాట ధర రూ.30 ఉండగా ఈ వారం ధర రూ.50కి పెరిగింది.పచ్చి మిర్చి రూ.80 నుండి రూ.100 కిలో, చిక్కుడు రూ.60 నుండి రూ.80 కిలో ,కాకర ధర రూ.60 నుండి రూ.80,బీరకాయ రూ.60 నుండి రూ.80 కిలతో పాటు ఆకు కూరల ధరలు కూడ భగ్గు మంటున్నాయి. అయిన అనుకున్నంత కూరగాయలు సంతకు రాకపోవడంతో ప్రజలు నామ మాత్రంగా కూరగాయలను విక్రయాలు చేయడం జరిగిందని పలు గ్రామాల ప్రజలు అంటున్నారు. వర్షాలు కురియడంతో కూరగాయలు కూడ మార్కెట్‌కు రావడం లేదని వ్యాపారస్థులు చెబుతున్నారు.

# దాడికి పాల్పడిన వారిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలి

**కొడంగల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 19):**

హైదరాబాద్‌లోని బొండా మార్కెట్‌లో దళిత యువకుడు సాయికిరణ్‌పై దాడికి పాల్పడిన మార్వాడీలపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు ఎరన్‌పల్లి శ్రీనివాస్ మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మార్కెట్‌లో నడిరోడ్డుపై పెట్టిన కారును పక్కకు తీయాలని కోరగా అకారణంగా సాయికిరణ్‌ను కులం పేరుతో దూషిస్తూ దాడి చేసిన మార్వాడీలపై వెంటనే చట్టరీత్యా చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా మార్వాడీ, గుజరాతి, రాజస్తాన్‌కు చెందిన కొన్ని తెగల ప్రజలు బతుకు దెరువు కోసం ఈ ప్రాంతానికి వచ్చి నాసిరకమైన ఉత్పత్తులతో చేతి వృత్తులను దెబ్బతీస్తున్నారని ఆరోపించారు. కొన్ని రాజకీయ పార్టీలు మార్వాడీలు ఇచ్చే చందాలు, ఓట్ల కోసం ఈ ప్రాంత ప్రయోజనాలను పక్కకు పెట్టి వారికి మద్దతు ఇవ్వడం సరైంది కాదన్నారు. ఈ ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉంటూ వారి దోపిడి, దౌర్జన్యాలను అరికట్టాల్సిన అవసరం ఉందన్నారు.

# డా.బి.ఆర్. అంబేద్కర్ ఎక్సలెన్స్ అవార్డును అందుకున్న వై.ఆర్.ఆర్ మోహన్ రావు



అవార్డును అందుకుంటున్న వైఆర్‌ఆర్ మోహన్‌రావు

**నవాబ్‌పేట్, మేజర్ న్యూస్ (ఆగస్టు 19):** సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన హైదరాబాద్ మహా నగరం, కింగ్ కోటి తెలంగాణ సరస్వతి పరిషత్‌లో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఎంతో ప్రతీష్టమ్మకమైన డా. బి. ఆర్. అంబేద్కర్ ఎక్సలెన్స్ అవార్డును వై.ఆర్.ఆర్ మోహన్ రావు అందుకున్నారు. ముఖ్య అతిథులు ప్రముఖ అడ్వకేట్, ల్యాండ్ ఎక్స్పర్ట్, తెలంగాణ అగ్రికల్చర్, ఫార్మర్స్ వెల్ఫేర్ కమిషన్ సభ్యులు యం. సునీల్ కుమార్, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ మత్తయ్య దళితరత్న యస్. రాజు, ప్రముఖ సైకాలజిస్ట్ హిప్నో థెరపిస్ట్ డా. హిప్నో పద్మ కమలాకర్, తెలంగాణ హైకోర్టు ప్రముఖ అడ్వకేట్ కడారి రమేష్ చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు.

# అక్రమ మదర్సాపై వెంటనే చర్యలు తీసుకోవాలి : అందెల శ్రీరాములు

▶▶ సుల్తాన్ పూర్ గ్రామ హిందువులకు అండగా అందెల ▶▶ ఏసిపి జానకిరామ్ రెడ్డి హామీతో ధర్నాను విరమించుకున్న కాషాయ దళం



బాలాపూర్ మేజర్ న్యూస్(ఆగస్టు 19): ఈ ప్రాంతానికి సంబంధం లేని రోహింగ్యాలు మదర్సా లో అక్రమంగా నివసిస్తున్నారని, వారినీ వెంటనే తొలగించాలని సుల్తాన్పూర్ హిందువులకు అండగా అందెల శ్రీరాములు కలిసి కాషాయ దళం ధర్నా చేపట్టారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ సుల్తాన్ పూర్ గ్రామంలో అక్రమంగా నిర్వహిస్తున్న మదర్సా ను తొలగించాలని సుల్తాన్ పూర్ హిందువులకు అండగా రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి అందెల శ్రీరాములు మంగళవారం ఉదయం స్థానిక హిందువులతో కలిసి ధర్నాను చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ... భారతీయ జనతా పార్టీ గత సంవత్సర కాలంగా అక్రమంగా నిర్వహిస్తున్న మదర్సా పై చర్యలు తీసుకోవాలని బాలాపూర్ ఎమ్మార్వో కి, జిల్లా కలెక్టర్ కి, కార్పొరేషన్ కమిషనర్ లకి వేరువేరుగా వినతి పత్రాలు అందజేసిన, ఆ విషయంపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా కాలయాపన చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రాంతానికి సంబంధం లేని రోహింగ్యాలు మదర్సా లో నివసిస్తున్నారని, స్థానికంగా ఉంటున్నటువంటి అనేకమంది హిందువులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ధర్నా స్థలానికి బాలాపూర్ సిఐ సుధాకర్ తోపాటు పోలీస్ సిబ్బంది అదేవిధంగా ఉన్నతాధికారి ఏసిపి జానకిరామ్ రెడ్డి చేరుకొని అక్రమంగా నిర్వహిస్తున్న మదర్సా పై చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో ఏసీపీ పై నమ్మకంతో కాషాయ దళ శ్రేణులు ధర్నాను విరమించుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్, మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్, తుక్కుగూడ మున్సిపాలిటీ అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు మాజీ కౌన్సిలర్లు, వివిధ క్షేత్రాల నాయకులు ఆయా గ్రామస్తులు పెద్ద సంఖ్యలో తదితరులుపాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ. 26వేలు అమలు చేయాలి

▶▶ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అద్యక్షుడు గ్యార పాండు ▶▶ సీఐటీయూ మండల కన్వీనర్ పోచమోని కృష్ణ

▶▶ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల నూతన కమిటీ ఎన్నిక ▶▶ మండల అద్యక్షుడిగా దూసరి భాస్కర్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా జాపాల జంగయ్య

మంచాల, మేజర్ న్యూస్ (ఆగస్టు 19) : గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ. 26వేలు అమలు చేయాలని గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అద్యక్షుడు గ్యార పాండు, సీఐటీయూ మండల కన్వీనర్ పోచమోని కృష్ణ డిమాండ్ చేవారు. యూనియన్ మండల మహాసభ మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పంచాయతీ కార్మికులకు ఇచ్చే తక్కువ వేతనాలు కూడా నెలానెలా సరిగ్గా అందక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. నెలానెలా పెండింగ్ లేకుండా చెల్లించాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని, వేతనాలు ప్రభుత్వమే ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని పీఆర్సీ పరిధిలోకి తీసుకురావాలని కోరారు. జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని, కారోబార్ , బిల్కలెక్టర్లను అర్హత కలిగిన వారందరినీ సహాయ కార్యదర్శిగా నియమించాలని కోరారు. జీవో 51ని రద్దు చేయాలని మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విధి నిర్వహణలో ప్రమాదం జరిగి మరణించిన సిబ్బంది కుటుంబాలకు రూ. 10లక్షలు నష్టపరిహారం ఇవ్వాలని అన్నారు. దహన సంస్కరణలకు రూ. 10 వేలు కాకుండా, కనీసం రూ. 20 వేలు ఆర్థిక సాయం అందించాలని కోరారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సీఐటీయూ నిరంతరం పోరాటం చేస్తుందని చెప్పారు. అనంతరం యూనియన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా దూసరి భాస్కర్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా జాపాల జంగయ్య, కోశాధికారిగా ఏర్పుల రవి, ఉపాధ్యక్షులుగా మాధవి, శంకరయ్య, కుమార్, సాలమ్మ, రోషమ్మ, లక్ష్మీబాయి, కార్యదర్శులుగా కృష్ణ, బాలమణి, సురేష్, యాదయ్య, అండాలు తో పాటు 25మందితో కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జంగయ్య, కుమార్, పెంటయ్య,



నర్సమ్మ, అండాలు గ్రామపంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ బోనాల పండగకు 6 శతాబ్దాల చరిత్ర ఉంది

– కడ్తాల్ మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీనర్సింహ్మారెడ్డి





కడ్తాల్, మేజర్న్యూస్ (ఆగస్టు 19): కడ్తాల్ గ్రామపంచాయతీ పరిధిలో నాలుగు రోజులపాటు జరిగే బోనాల ఉత్సవాలు అత్యంత అంగరంగ వైభవంగా జరుగుతున్నాయని కడ్తాల్ మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీనరసింహారెడ్డి తెలిపారు. వర్షాలు సమృద్ధిగా కురిసి తమ కుటుంబాలు సుఖసంతోషాలతో ఆనందంగా ఉండాలని కోరుకుంటూ గ్రామదేవతలకు బోనాలతో నైవేద్యం సమర్పించి మొక్కుబడులు తీర్చుకుంటారని ఆయన వివరించారు. కడ్తాల్ మండల కేంద్రంలో నాలుగురోజుల పాటు కొనసాగే బోనాల ఉత్సవాల్లో భాగంగా మంగళవారం స్థానిక రేణుకా ఎల్లమ్మ దేవాలయాన్ని గ్రామస్థులు, నాయకులతో కలిసి మాజీ సర్పంఛ్ లక్ష్మినర్సింహ్మారెడ్డి సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయకమిటి, ఉత్సవ నిర్వాహకులు ఆయనను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వర్షాలు విరివిగా కురవాలని, పాడి పంటలతో గ్రామం కలకలలాడాలని, ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆరోగ్యంతో ఉండాలని అమ్మవారికి పూజలు నిర్వహించినట్లు తెలిపారు ప్రతి ఒక్కరూ దైవభక్తితో బోనాల కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు. అనంతరం దేవాలయం దగ్గర మౌలిక సదుపాయాల ఏర్పాటుకు తనవంతుగా 5రూపాయల విరాళాన్ని ఆలయ కమిటీకి లక్ష్మినర్సింహ్మారెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి గురిగళ్ళ లక్ష్మయ్య, నాయకులు మంకీ శ్రీను, శ్రీరాములు, కంద నర్సింహ్మ, జంగయ్య, మంకీ మహేష్, ముస్లి మహేష్, చంద్రయ్య, సిద్దిగారి వెంకటేష్, సిద్దిగారి సురేష్, ప్రశాంత్, రాము, నాగార్జున, కరుణాకర్, శ్రీశైలం, పుల్లయ్య మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌కు జన్మదిన శుభాకాంక్షల వెల్లువ

కందుకూరు, మేజర్న్యూస్ (ఆగస్టు 19):ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ 71 జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. మంగళవారం కాసాని నివాసంలో ముదిరాజ్ సంఘం నాయకులు కుర్మమోని జయేందర్ ముదిరాజ్, కొర్వి సురేందర్, కాకి రాములు, బాబురావు, పిట్టల పాండు ముదిరాజ్, మధుసుధన్, సురేష్, డిల్లీ యాదయ్యలు షాలువాతో సన్మానించి పుష్పగుచ్చం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## చేవెళ్లలో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం వేడుకలు



చేవెళ్ల, మేజర్న్యూస్ (ఆగస్టు 19) ః ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా మంగళవారం చేవెళ్ల పట్టణ కేంద్రంలో ఆర్ఆర్ ఫిలిం స్టూడియో రాజు ఆధ్వర్యంలో శాస్త్రవేత్త లూయిస్ డాగ్యురే చిత్రపటానికి ఫోటోగ్రాఫర్లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు గుట్టమీది బాలు మాట్లాడుతూ.... ఆచరణాత్మక ఫోటోగ్రఫీ పద్ధతిని శాస్త్రవేత్త లూయిస్ డాగ్యురే కనుగొన్నారన్నారు. మొదటి ఫ్రెంచ్ ప్రభుత్వంలో ఫోటోగ్రఫీ చిత్రాలను తీయడాన్ని 19 ఆగస్టు 1839లో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవంగా ప్రకటించడం జరిగిందన్నారు. ఒక చిత్రం అనేక విషయాలను తెలుపుతుందని, ఇది అనేక భావోద్వేగాలు, భావనలను కలిగిస్తుందని చెప్పారు. ప్రతి దృశ్యాన్ని ఫోటో రూపంలో బంధించి విలువైన జ్ఞాపకంగా మనతో ఉంచుకోవచ్చని, వీటిని చూసినప్పుడు పాత గుర్తులను నెమరువేసుకునే అవకాశం ఉందన్నారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో స్మార్ట్ ఫోన్ల వాడకం పెరిగిందని, ప్రతి సందర్భాన్ని తీపి గుర్తుగా మలుచుకునేందుకు ఫోటోలను తీసుకుంటున్నారన్నారు. ఈకార్యక్రమంలో ఫోటోగ్రాఫర్లు రాఘవేందర్, మహేష్, దేవేందర్, ప్రవీణ్,వెంకటేష్, శ్రీశైలం తదితరులు ఉన్నారు.

## నందమూరి జయకృష్ణ సతీమణి పద్మజ మృతి దేవానికి ఘన నివాళి

★ఆంధ్రప్రదేశ్ సీఎంతో పాటు, మహేశ్వరం మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి హాజరయ్యారు





బాలాపూర్ మేజర్ న్యూస్(ఆగస్టు 19):సీనియర్ ఎన్టీఆర్ పెద్ద కుమారుడు నందమూరి జయ కృష్ణ సతీమని పద్మజ(73) ఆనారోగ్యంతో మంగళవారం ఉదయం పరమపదించారని తెలిసి జూబ్లీహిల్స్ లోని వారి నివాసంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తో కలిసి పార్థివదేహానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన మహేశ్వరం మాజీ శాసనసభ్యులు తీగల కృష్ణ రెడ్డి. ఈ కార్యక్రమంలో ఎందరో ప్రముఖులు కార్యకర్తలు సినీ నటులు తదితరులు ఉన్నారు.

## ఓ ఆర్ ఆర్ సర్వీస్ రోడ్‌కు ఆనుకొని ప్రమాదకరంగాఉన్న కొండ చర్యలను తొలగించాలి : సిపిఐ



గండిపేట్ మేజర్ న్యూస్ (ఆగస్టు 19)నార్సింగి నుండి అప్పా జంక్షన్ వెళ్లే ఓ ఆర్ ఆర్ సర్వీస్ రోడ్డు కు ఇరువైపులా ప్రమాదకరంగా ఉన్న కొండ చర్యలను వెంటనే తొలగించాలి అని గండిపేట్ మండల సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం నార్సింగి మున్సిపాలిటీ హెచ్ఎండిఏ అధికారులను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రజల ప్రాణాల కు ముప్పు ఉందని మండి పడ్డారు. ఈ మధ్యకాలంలో ఎడతెరిపి లేకుండా భారీగా కురుస్తున్న వర్షాల కారణంగా కొండ చర్యలు వాహనదారులపై పడే అవకాశం ఉందని తెలిసి కూడా ప్రభుత్వ యంత్రాంగం పట్టించుకోకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రమాదాలు జరిగినప్పుడు నానా హంగామా చేసే అధికారులు ప్రమాదం జరగక ముందుకు ముందస్తు చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు?. ఇప్పటికైనా ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డు పై ప్రమాదకరంగా ఉన్న కొండ చర్యలను వెంటనే తొలగించాలని అధికారులను కోరారు . ఈ కార్యక్రమంలో గండిపేట్ మండల సిపిఐ అధ్యక్షులు మల్లేష్, నాయకులు ఎం. శంకరయ్య, భానురావ్, శ్రీకాంత్, ప్రకాష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఏసీబీ దాడులు పెరుగడంతో ...
# పెద్దేముల్‌లో భయందోళనకు గురవుతున్న అధికారులు

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (అగష్టు 19)**: వికారాబాద్ జిల్లాలో ఏసీబీ దాడులు పెరుగడంతో పెద్దేముల్ మండలంలో పలు శాఖల అధికారులు భయందోళనకు గురవుతున్నారు. మొన్న వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం, నిన్న తాండూరు మున్సిఫల్ కార్యాలయంలో పలు శాఖల అధికారులు లంచాలు తీసుకుంటు పట్టుబడటంతో మండలంలో పలు శాఖల అధికారులు ఏ సమయంలో ఏమి జరుగుతుందో అంటు భయందోళనకు గురవుతున్నారు. గత ఆరు నెలల క్రితం పెద్దేముల్ రెవెన్యూ కార్యాలయం పై ఏసీబీ దారులు జరుగవచ్చని తెలియడంతో అప్పట్లో రెవెన్యూ శాఖ అధికారులు జాగ్రతలు పడ్డారు. కార్యాలయంకు ఎవరు వచ్చిన అధికారులు పూర్తి సమాచరం తెలసుకోని పనులు చేశారు. మళ్లీ మండలంలో కార్యాలయాలు యధావిధిగా మారాయి. ప్రస్తుతం రెవెన్యూ కార్యాలయంలో పహణి కనల్ నుండి మొదలు కోని రిజిస్టేషన్‌ల వరకు డబ్బులు ఇస్తేనే అధికారులు పనులు చేస్తున్నారని పలువురి ద్వార తెలియడం, జిల్లాలో ఏసీబీ దాడులు పెరుగడంతో రెవెన్యూతో పాటు పలు శాఖల అధికారులు జాగ్రతలు పడుతున్నారు. ఏసీబీలు జరిగిన సమయంలో తప్ప మిగిత సమయంలో డబ్బులు ఇస్తేనే పనులు జరుగవని జగమెరిన




సత్యం అని పలు గ్రామాల రైతులు ద్వార తెలస్తుంది .ముఖ్యంగా మండలంలోని పలు కార్యాలయాలల్లో దళారుల వ్యవస్థ తగ్గి నప్పుడే అసలైన రైతుకు న్యాయం జరుగుతుందని పలు గ్రామాల రైతులు అంటున్నారు.గతంలో రైతులకు పహణీలు కావాలంటే ప్రభుత్వాని చాలన్ కట్టిన తరువాత అధికారులు పహణీలు ఇచ్చెది. ప్రస్తుతం రైతులకు పహణీ నకల్ కావాలంటే దరఖాస్తు పెట్టుకుంటే ఉచితంగా ఇవ్వ వలసి ఉందని తెలస్తుంది. కాని మండలంలో అది ఎక్కడ జరుగడం లేదని పలు గ్రామాల రైతులు అంటున్నారు.గత రెండేళ్ల క్రితం ఇసుక విషయంలో పెద్దేముల్ ఎస్ఐ లంచం తీసుకుంటు పట్టు బడిన విషయం అందరికి తెలసిందే.అంతేగాకుండా గతంలో మండల పరిషత్ కార్యాలయంలో లంచం తీసుకంటు అప్పట్లో ఎంపీడీఓ కూడ ఏసీబీ వలల్లో పడ్డారు.

# భారీ వర్షాలు...

- పోంగుతున్న వాగులు ... పోర్లుతున్న చెరువులు
- నీటితో మునిగిన పంటలు
- ఇదురు గాలులు

– ఎడతెరపు లేని వర్షాలకు ఇండ్లకే పరిమితమైన రైతన్నలు


పెద్దేముల్ మండలంలో కురుస్తున్న వర్షాలు

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (అగష్టు 19)**: మూడు రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు వాగులు చెరువులు పోంగి పోర్లుతున్నాయి. పంటలు నీటిలో మునిగాయి.చేతికి వచ్చిన పెసర పంటలు పాడైపోతున్నాయి.దీంతో రైతన్నలు ఏమి చేయాలో తెలియక లబోదిబో మంటున్నారు.ఇదురు గాలులకు, కురుస్తున్న వర్షాలకు రైతన్నలు ఇండ్లకే పరిమిత మైతున్నారు.కనీసం పంటలు పాడైన పలుకరించే నాథులు లేరని రైతులు వాపోతున్నారు. గాజీపూర్, మన్‌సాన్‌పల్లి, బుద్దారం, కందనెల్లి వాగులు పోంగి పోర్లుతున్నాయి. ప్రమాదంగా ఇండ్లలో ఎవరు ఉండరాదని, అత్యవసం తప్ప ఎవరు భయటకు వెళ్లరాదని అధికారులు తెలియచేస్తున్నారు. గత వారం రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు పత్తి, కంది పంటలు పాడవుతున్నాయని పెద్దేముల్, గాజీపూర్, మంబాపూర్, రుద్రారం, గోపాల్‌పూర్, ఇందూరుతో పాటు పలు గ్రామాల రైతులు అంటున్నారు. ఇంత రెండు రోజుల పాటు ఇదురు గాలులతో వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ తెలుపడంతో ఏమి ఏయాలో అర్థం కావడం లేదని రైతులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. కనీసం చేతికి వచ్చిన పెసర పంటలు కూడ పాడైపోతున్నాయని పలు గ్రామాల రైతులు చెబుతున్నారు.ప్రస్తుతం పూత, కాత దశలో ఉన్న పత్తి పంటలు గూడ రాలడంతో కనీసం పెట్టిన పెట్టుబడులు వచ్చె నమ్మకం కలుగటం లేదని, గతంలో కూడ కురిసిన వర్షాలకు పంటలు పాడై పెట్టిన పెట్టుబడులు రాక ప్రతి ఏటా అప్పుల పాలవుతున్నామని రైతులు అంటున్నారు. ఇప్పటికైన వర్షాలు తగ్గితే తప్ప మరో మర్గం లేదని రైతులు అంటున్నారు.


పోంగి పోర్లుతున్న గాజీపూర్‌వాగు,


నిండు కుండల మారిన మంబాపూర్ పెద్ద చెరువు

# పానీ పూరీ గో బ్యాక్
## ఉద్యమ సంస్థ ఆవిర్భావ సభను జయప్రదం చేయండి

### తెలంగాణ దళిత దండు రాష్ట వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్రమల్ల మొగిలన్న



**ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(ఆగస్టు, 19):** పానీ పూరి గో బ్యాక్ ఉద్యమ సంస్థ ఆవిర్భావ సభను జయప్రదం చేయాలని తెలంగాణ దళితులను రాష్ట వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్రమల మొగిలన్న పిలుపునిచ్చారు. ప్రెస్ క్లబ్‌లో మంగళవారం ఆయన మాట్లాడుతూ ...
ఉస్మానియా యూనివర్సిటీ ఉద్యమ నాయకుడు, తెలంగాణ ఎస్సీ మాజీ కార్పొరేషన్ చైర్మన్ మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు డా. పిడమర్తి రవి నాయకత్వంలో పానీ – పూరీ గో బ్యాక్ అనే నినాదంతో రాష్ట్రం లో మరో తెలంగాణ ఆస్తిత్వ ఉద్యమ ఆవిర్భావ సభ జరుగుతుందని తెలిపారు.

బతుకు దెరువుకోసం తెలంగాణకు వచ్చి ఆర్థిక పరిపుష్టి సాధించి, బరితెగించి దాడులకు దిగుతు, తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను మంటగల్పుతూ కులం జాతి పేరుతో దూషిస్తూన్న ఉత్తరాది మార్వాడీల పెత్తనాన్ని ప్రశ్నిస్తూ, జరుగుతున్న ఈ సభకు తెలంగాణ వర్తక సంఘం స్థానిక వ్యాపారులు, ప్రజా సంఘాల నాయకులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని తెలంగాణ మొగులన్న కోరారు.

### భారీ వర్షాలకు ఇల్లు కూలిన .. దంపతులకు
# నిత్యావసర సరుకుల పంపిణీ

- నిరుపేద కుటుంబానికి చేయూతగా నిలిచిన
- కాంగ్రెస్ సీనియర్ నాయకులు పేరి రాజేందర్ రెడ్డి



**యాలాల మేజర్ న్యూస్ :(ఆగస్టు 19)** యాలాల అనుబంద గ్రామమైన గోవిందరావుపేట్ గ్రామంలో గత కొన్ని రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షానికి ఇల్లు పైకప్పు కూలిపోయిన నజీర్ కుటుంబానికి యాలాల కాంగ్రెస్ సీనియర్ నాయకులు పేరి రాజేందర్ రెడ్డి సహాయంతో స్థానిక నాయకులు నిత్యవసర సరుకులు ఆర్థిక సహాయం చేశారు,ఈ కార్యక్రమంలోతాండూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోనెగారి శ్రీనివాస్ (చిన్న)గ్రామ కమిటీ అధ్యక్షులు రాపోల్ నాగయ్య, ఉపాధ్యక్షులు మోహిజ్, కార్యదర్శి హైమద్, సహాయ కార్యదర్శి గొల్ల చందు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మారుతి,అధ్యక్షులు అశోక్ నాయి, ఉపాధ్యక్షులు శేఖర్,లాలు, బస్వరాజ్ గౌడ్ నర్సిములుఉమేష్ వెంకటేష్, మౌలాన,రజాక్,షబ్బీర్,జలీల్ తదితరులు కలిసి నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు.

## పరిగి ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డి సొంత గ్రామంలో మొట్టమొదట పూర్తయిన ఇందిరమ్మ ఇల్లు



**దోమ, మేజర్ న్యూస్ (ఆగస్టు 19)**: దోమ మండల పరిధిలోని శివ రెడ్డి పల్లి గ్రామంలో పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి సొంత ఊరిలో కురువ లక్ష్మికి మంజూరైన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి అయ్యింది. మంగళవారం నాడు కుటుంబ సభ్యులతో, కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ తమన్నా నరేందర్ రెడ్డి, దోమ మండల యూత్ అధ్యక్షులు జి.శ్రీకాంత్ రెడ్డి, ఉప సర్పంచ్ చెన్నయ్య, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో గృహప్రవేశం చేశారు. పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి కృషి వల్ల వారి సహకారంతో 5 లక్షల రూపాయలు విడతల వారీగా అకౌంట్లో జమై ఇంటి నిర్మాణం పూర్తయిందని అన్నారు. ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డికి ఆమె ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.

## బిజెపిలో చేరిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్


బిజెపిలో చేరుతున్న మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ హరికృష్ణ

**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 19):**కుల్కచర్ల మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, బిఆర్ఎస్ మండల నాయకుడు బృంగి హరికృష్ణ మంగళవారం జిల్లా కేంద్రంలోని నిర్వహించిన కార్యకర్తల సమ్మేళనంలో రాష్ట కార్యవర్గ సభ్యుడు కరణం ప్రహ్లాద్ రావు అధ్యక్షతన బిజెపి రాష్ట అధ్యక్షుడు రాంచందర్ రావు ఆధ్వర్యంలో బిజెపిలో చేరారు. హరికృష్ణకు రాంచందర్ రావు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా హరికృష్ణ మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై దేశ సమగ్రత, సౌభ్రతత్వం బిజెపి తోటే సాధ్యమవుతుందని పార్టీలో చేరినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గుడాల వెంకటేష్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# కీసర బిసి స్కూల్‌లో అదనపు కలెక్టర్ రాధిక గుప్తా ఆకస్మిక తనిఖీ

● విద్యార్థులు, పరిసరాల పరిశుభ్రతలో శ్రద్ధ పెట్టాలని సూచన


విద్యార్థులకు భవిష్యత్ పై సలహాలు, సూచనలు చేస్తుున్న అదనపు కలెక్టర్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (ఆగస్టు19):** కీసర మండలం అంకిరెడ్డి పల్లిలోని మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ బిసి వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్ కాలేజీని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.

తనిఖీలో భాగంగా తరగతి గదులు, వంటగది, స్టోర్‌రూములు, హాస్టల్ ప్రాంగణాలను అదనపు కలెక్టర్ పరిశీలించారు. వంట పదార్థాలు, భోజనం నాణ్యతపై ప్రత్యేకంగా దృష్టి సారించి, పారిశుధ్యం లోపిస్తే విద్యార్థుల ఆరోగ్యం దెబ్బతింటుందని హెచ్చరించారు. వంట పదార్థాలను సురక్షితంగా మూతపెట్టి



విద్యార్థులకు చేసే వంటలపై.. నాణ్యత ను పరిశీలిస్తుున్న అదనపు కలెక్టర్

నిల్వ చేయాలని, ఎక్స్పైరీ డేట్లను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని అధికారులకు ఆదేశించారు.

విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం, పాఠశాల పరిసరాలను శుభ్రంగా ఉంచడం అత్యంత అవసరమని రాధిక గుప్తా స్పష్టంగా సూచించారు. తరగతి గదుల్లో విద్యార్థులతో నేరుగా మాట్లాడి, వారి ఆశయాలు, భవిష్యత్ లక్ష్యాలపై చర్చించారు. విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి అవసరమైన సలహాలు ఆమె ఇచ్చారు.ప్రిన్సిపాల్ రాజమణి ద్వారా విద్యార్థుల సంఖ్య, భవన అద్దె, అకాడమిక్ స్ట్రెంత్ వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అల్పాహారం, మధ్యాహ్న భోజనం, రాత్రి భోజనం, స్నాక్స్ పూర్తి మెనూ ప్రకారం అందుతున్నాయా అని తక్షణ పరిశీలన చేశారు.ఈ తనిఖీలో ప్రిన్సిపాల్ రాజమణి, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అపోహలొద్దు అందరికీ సరిపడా యూరియా ఉంది

● అడిషనల్ కలెక్టర్ చంద్రారెడ్డి


ఎరువుల గోదాంలో ఈపాస్ మిషన్‌ను పరిశీలిస్తున్న అడిషనల్ కలెక్టర్ చంద్రారెడ్డి

**ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 19):** అనవరంగా రైతులు అపోహలకు గురికావద్దని రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉందని జిల్లా అడిషనల్ క లెక్టర్ చంద్రారెడ్డి తెలిపారు. మంగళవారం షాద్‌నగర్ పట్టణంలోని పరిగి రోడ్‌లో గల గ్రోమోర్ ఎరువుల గోదాములో ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఇందులో బాగంగా గోదాంలో ఉన్న యూరియా స్టాక్, ఈ పాస్ మిషన్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు అవసరమైన మేరకు యూరియా అందించాలని స్టోర్ సిబ్బందిని ఆదేశించారు. గోదాం వద్దకు వచ్చిన రైతులతో ఆయన మాట్లాడుతూ రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉందన్నారు. అధికారులు ఈ విషమమై రైతులకు అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. అదేవిదంగా రైతులు నానో యూరియా వైపు మొగ్గు చూపాలన్నారు. ఈ తనిఖీలో షాద్‌నగర్ వ్యవసాయ సంచాలకులు రమాదేవి, మండల వ్యవసాయాధికారి నిశాంత్ కుమార్, టెక్నికల్ ఏవో శోభారాణితో పాటు గ్రోమోర్ సిబ్బంది పాల్గొన్నారు.

# భారీ వర్షాల సందర్భంగా ప్రజలు అప్రమతంగా ఉండాలి

● జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి

● నంది వాగు ప్రాజెక్టును సందర్శించిన ఎస్పీ



**మోమిన్ పేట్, మేజర్ న్యూస్ (ఆగస్టు 19):** భారీ వర్షాల సందర్భంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ కే.నారాయణరెడ్డి తెలిపారు.మంగళవారం ఆయన మండల పరిధిలోని కస్లాబాద్ చెరువు (నందివాగు ప్రాజెక్టు) వద్ద ప్రస్తుత పరిస్థితిని సమీక్షించారు. ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల కారణంగా చెరువులో నీటి మట్టం గణనీయంగా పెరిగింది. ఈ నేపథ్యంలో, ఎస్పీ నారాయణ రెడ్డి స్వయంగా చెరువు కట్టను, ఉధృతంగా ప్రవహిస్తున్న నీటిని మరియు చుట్టుపక్కల ప్రాంతాలను పరిశీలించారు.ఈ సందర్శనలో, ఎస్పీ నారాయణ రెడ్డి అక్కడి పరిస్థితులపై సంబంధిత అధికారులతో చర్చించారు. ప్రజల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ, ఆయన కొన్ని కీలక సూచనలు జారీ చేశారు.

- అనవసర ప్రయాణాలు మానుకోండి: చెరువు పరిసర ప్రాంతాలకు అవసరం లేని పక్షంలో ప్రజలు వెళ్లకూడదు. అపరిచితులు, పర్యాటకులు ఈ ప్రాంతానికి దూరంగా ఉండాలని సూచించారు.

- పిల్లలు, వృద్ధుల భద్రత ముఖ్యం: చెరువులో నీటి మట్టం పెరిగినందున, తల్లిదండ్రులు తమ పిల్లలను, అలాగే వృద్ధులను చెరువు దగ్గరికి వెళ్లనివ్వకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.

- రాత్రి వేళల్లో కార్యకలాపాలు వద్దు: మత్స్యకారులు మరియు రైతులు రాత్రి వేళల్లో చెరువు దగ్గర కార్యకలాపాలు చేయకూడదని ఎస్పీ గారు స్పష్టం చేశారు.

-ప్రమాదాల గురించి సమాచారం ఇవ్వండి: చెరువు వద్ద ఎటువంటి ప్రమాదకర పరిస్థితులను గమనించినా, వెంటనే డయల్ 100 లేదా సమీపంలోని పోలీసు స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలి. తద్వారా తక్షణ సహాయక చర్యలు చేపట్టవచ్చని ఆయన తెలిపారు.

-నిరంతర గస్తీ: ప్రజలకు తక్షణ సహాయం అందించడానికి, చెరువు వద్ద క్రమం తప్పకుండా పోలీసు గస్తీ బలగాలు అందుబాటులో ఉంచాలని ఆయన పోలీసు అధికారులకు ఆదేశించారు. పోలీస్ శాఖ ఎల్లప్పుడు ప్రజల భద్రత కట్టుబడి ఉందని, విపత్కర పరిస్థితుల్లో సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ సబ్ డివిజన్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, మోమిన్‌పేట్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జి. వెంకట్, పోలీస్ సిబ్బంది, పాల్గొన్నారు.

# ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సంధ్యారాణికి డాక్టరేట్



ఇస్రో చైర్మెన్ చేతుల మీదుగా డాక్టరేట్ అందుకుంటున్న సంధ్యారాణి

**ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 19):** స్త్రీ శిశు సంక్షేమ శాఖలో షాద్‌నగర్ సూపర్‌వైజర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న సంధ్యారాణి ఇస్రో చైర్మెన్ డాక్టర్ నారాయణన్ చేతుల మీదుగా పీహెచ్‌డి పట్టా పొంది డాక్టరేట్ అందుకున్నారు. ఎన్‌ఐఆర్‌డి అసోసియేట్ ప్రొఫేసర్ డాక్టర్ ధీరజ పర్యవేక్షణలో స్వయం సహాయక సంఘాల ద్వారా గంగపుత్ర కమ్యూనిటీలో మహిళా సాధికారత అనే అంశంపై నిజామాబాద్ జిల్లాలో చేసిన అధ్యయనానికి ఉస్మానియా యూనివర్సిటీ గతేడాది అక్టోబరులో డాక్టరేట్‌ను ప్రకటించింది. మంగళవారం ఉస్మానియా యూనివర్సిటీ 84వ స్నాతకోత్సవం సందర్భంగా ఇస్రో చైర్మెన్ డాక్టర్ నారాయణన్, ఉస్మానియా యూనివర్సిటీ వైస్ చాన్సిలర్, ప్రొఫేసర్ డాక్టర్ కుమార్ మోలుగారం చేతుల మీదుగా సోషల్ వర్క్ డిపార్ట్‌మెంట్‌లో సంధ్యారాణి పిహెచ్‌డి పట్టాను అందుకున్నారు.

# నదిలా మారిన గ్రామపంచాయతీ కార్యాలయం



**బషీరాబాద్, మేజర్ న్యూస్ (ఆగస్టు 19):** బషీరాబాద్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలకు గంగానదిల తలపిస్తుంది. గ్రామపంచాయతీ ఆవరణ లో పూర్తిగా నీరు నిలిచి నిండుకుండలా మారింది. గ్రామ పంచాయతీకి ఏదైనా పనికి వచ్చిన ప్రజలకు అసౌకర్యాన్ని కల్పిస్తూ కురిసిన వర్షానికి గోడలు మొత్తం తడిసిపోయాయి అని గ్రామస్తులు తెలుపుతున్నారు. ప్రభుత్వాలు మారిన పనితీరు మాత్రం మారడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఎమ్మెల్యే చొరవ తీసుకొని గ్రామపంచాయతీ ఆవరణలో సీసీ బెడ్డు నిర్మాణం చేసి వర్షపు నీటి నుంచి గ్రామపంచాయతీ ఆవరణను రక్షించాలని స్థానికులు కోరుతున్నారు.

# ఆసీఫ్ జానీకి భారత్‌కే అన్మోల్ డిల్లీ ఎడిషన్ జాతీయ అవార్డు

**కందుకూరు, మేజర్‌న్యూస్ (ఆగస్టు 19):**
కందుకూరు మండలం మహమద్‌నగర్‌కు చెందిన సినీ నిర్మాత ఎండి ఆసీఫ్ జానీకి భారత్‌కే అన్మోల్ 2025 డిల్లీ ఎడిషన్ జాతీయ అవార్డు అందుకున్నారు. కాన్స్టిట్యూషన్ క్లబ్ ఆఫ్ ఇండియాలో “నాషా ముక్త్ భారత్ ” మాదకద్రవ్య రహిత భారతదేశం” ఒక మైలురాయి ప్రచారానికి నాయకత్వం వహించినందుకు గాను రాజకీయ నాయకులు, న్యాయవ్యవస్థ,పరిశ్రమ, క్రీడలు దేశంలోని అత్యంత ప్రతిభావంతమైన నాయకులు ఇండో కెనడియన్ న్యాయవాది సయ్యద్ నూర్,భారత క్రికెట్ మాజీ కెప్టెన్ మహమద్ అజారుద్దీన్, మాజీ కేంద్రమంత్రి, ఎంపీ అనురాగ్ ఠాగూర్‌ల సమక్షంలో అసీఫ్ జానీ అవార్డు అందుకున్నారు. ఈసందర్భంగా ముఖ్యఅతిథులు మాట్లాడుతూ...దేశంలో యువకులు ఆరోగ్యకరమైన, బలమైన దేశాన్ని నిర్మించడానికి తమను అంకితం చేసుకోవాలని సూచించారు. ఇది కేవలం ఒక ప్రచారం కాదు ఒక ఉద్యమం అని ప్రతి పౌరుడు మాదకద్రవ్య రహిత దేశంగా సృష్టించడానికి కృషి చేయాలని పేర్కొన్నట్లు ఆసీఫ్ జానీ తెలిపారు. కార్యక్రమానికి రాజసభ సభ్యులు మనతా మొహంత,ఎంపీ



జాతీయ అవార్డు అందుకుంటున్న ఆసీఫ్ జానీ

హముదుల్లా సయ్యద్,ఇమ్రాన్ మసూద్, అవదేశ్ యాదవ్, మోహిబుల్లా నద్వి, డాక్టర్ ముఖేష్ సైనీ, దీపక్ కుమార్, పుష్పలీల, జి.లలిత్ మోడి, మనోజ్ టిగ్గా, ఎస్ఎస్ సంధు,ప్రేమ్‌రాజ్ యాదవ్‌లు పాల్గొన్నారు.

# కీసర108 అంబులెన్స్ ఆకస్మిక తనిఖీ

**● జిల్లా వ్యాప్తంగా తనిఖీలు నిర్వహించిన మెడ్చల్ జిల్లా వైద్యాధికారి, వారి వైద్య బృందం**

**● సంతృప్తి వ్యక్తం చేసిన జిల్లా వైద్య బృందం**



**కీసర,మేజర్ న్యూస్,(ఆగస్టు 19):**
ఉమ్మడి కీసర మండలంలోని 108వాహనాలను మేడ్చల్ జిల్లా డిప్యూటీ డి.ఏం& ఏచ్.ఓ డాక్టర్ సత్యవతి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. కీసర ప్రభుత్వ హాస్పిటల్ ఆవరణలో కీసర 108 వాహనంతో పాటు పలు వాహనాలను మేడ్చల్ జిల్లా డిప్యూటీ డి.ఏం& ఏచ్.ఓ డాక్టర్ సత్యవతి తెలంగాణ ప్రభుత్వ రాష్ట్ర కమిషనర్ ఆఫ్ ఫ్యామిలి వెల్ఫేర్ వారి ఆదేశానుసారంగా వాహనాల తనిఖీ మంగళవారం జరిపారు. తనిఖీలో వహన పనితీరు సక్రమంగా ఉందా లేదా అని ఆమె ఆరా తీస్తూ అలాగే 108 వాహనంలో వైద్య పరికరాలు అన్ని ఉన్నాయా లేవా అని పరిశీలించారు. అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగించే వైద్య పరికరాలు ఏ.ఈ.డి (కార్డియాక్ అరెస్ట్ అయి, ఆగిన గుండెకు షాక్ ఇచ్చి మరల కొట్టుకునేటట్లు చేసే పరికరం) మరియు సక్షన్ ఆపరేటర్ (శ్వాస నాళంలో శ్వాసకు అడ్డుగా ఉన్న ద్రవాలను తొలగించే పరికరం) మల్టిపుల్ పార మానిటర్ (రోగి యొక్క నాడీ వేగం, శ్వాస వేగం మరియు బీ.పి నీ కొలిచే పరికరాలు,)మరియు అంబు బ్యాగ్స్ (శ్వాస తీసుకోవటంలో బాగా ఇబ్బంది ఉన్నప్పుడు మరియు శ్వాస ఆగి పోయినప్పుడు కృత్రిమంగా శ్వాస అందించే పరికరాలు) మొదలైన వైద్య పరికరాలు సక్రమంగా పని చేస్తున్నాయా అని పరిశీలించారు. వాటి పనితీరును తెలుసుకున్నారు. కీసర 108 అంబులెన్స్ వాహనంలో అన్ని వైద్య పరికరాలు అందుబాటులో ఉన్నాయి. మరియు వాటి పనితీరు కూడా సమర్థవంతంగా ఉందన్నారు. కీసర ప్రభుత్వ హాస్పిటల్ తో పాటు మరో మూడు 108 వాహనాలు కీసర, బండ్లగుడా, ఈసి.ఐ.ఎల్ వాహనాలను తనిఖీ చేశారు. 108 అంబులెన్స్ వాహనాల్లో అన్ని వైద్య పరికరాలు మరియు అత్యవసర మందులు అందుబాటులో ఉంచుకోవడంపై సంతృప్తి వ్యక్తం చేశారు.
ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ సత్యవతి, కీసర ప్రభుత్వ హాస్పిటల్ డాక్టర్, మనుజ రెడ్డి, మేడ్చల్ జిల్లా 108 ప్రోగ్రాం మేనేజర్, భూమా నాగేందర్, మేడ్చల్ జిల్లా 108 కోఆర్డినేటర్, తిరుపతి, కీసర 108 సిబ్బంది
ఈ.ఏం.టి. చిత్రం రవి, పైలట్. రాంబాబు, మరియు ఈ.సి.ఇ.ఎల్ 108 అంబులెన్స్ సిబ్బంది నాగరాజు, పైలట్ కామరాజు, బడ్లగుడా 108 సిబ్బంది, రాకేష్ పైలట్ వరప్రసాద్ లు పాల్గోన్నారు.

# మీ సేవ పేరుతో మోసం...

**● రేషన్ కార్డులు ఇప్పిస్తామని పేదల నుంచి డబ్బు వసూలు..**

**● మీ సేవపై సెంటర్ పై చర్యలు తీసుకోవాలని బాధితుల డిమాండ్.**



**పూడూర్ ,మేజర్ న్యూస్ (ఆగస్టు 19):**
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రేషన్ కార్డుల ప్రక్రియను ఓ మీసేవ నిర్వాహకుడు తప్పుదారి పట్టిస్తున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని డిసిసి జనరల్ సెక్రెటరీ అజీమ్ పటేల్ పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయంలో భరత్ కుమార్ గౌడ్ కు మీసేవ నిర్వాహకులపైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేయడం జరిగింది.మండల పరిధిలోని మన్నెగూడ గ్రామానికి చెందిన జాకీర్ హుస్సేన్ తండ్రి సాబీర్ హుస్సేన్ మన్నెగూడ గ్రామానికి చెందిన వారి ఫిర్యాదు మేరకు వాస్తవాలు తెలుగులోకి వచ్చాయి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రెండు రోజుల్లోనే రేషన్ కార్డు ఇప్పిస్తామని ఒక్క వ్యక్తి నుండి 3000 రూపాయలు చొప్పున వసూలు చేసినట్లు బాధితులు తెలిపారు.ప్రభుత్వాన్ని బద్నాం చేస్తున్న వ్యక్తిని,మీసేవ సెంటర్‌ను ఉన్నతాధికారులు వెంటనే సీజ్ చేయాలని ప్రజల డిమాండ్ చేస్తున్నారు.పేద మధ్యతరగతి కుటుంబాలను ఆసరాగా చేసుకొని డబ్బులు వసూలు చేయడమే పనిగా పెట్టుకున్నట్లు వారు తెలిపారు. యజమానిని పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బాధితులు అన్నారు.ప్రభుత్వ రంగ సంస్థలు పేదల అభివృద్ధి సంక్షేమం కొరకు కృషి చేస్తుంటే ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకొని పేద ప్రజలకు అందుబాటులో ఉండే సేవలను తీసుకురావాలని కోరారు.

## పీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్, ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు



**బషీరాబాద్ ,మేజర్ న్యూస్( ఆగస్టు 19):**బషీరాబాద్ మండల పరిధిలోని ఎక్మాయి గ్రామనికి చెందిన మాజీ సర్పంచ్ శామప్ప, దాదాపు 100 మంది బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ , తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, సమక్షంలో గాంధీ భవన్ లో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య కార్పొరేషన్ ఛైర్పర్సన్ కల్వ సుజాత , మండల అధ్యక్షులు నర్సింలు గౌడ్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, శంకరప్ప, గ్రామ నాయకులు సాయి రెడ్డి, నర్సింలు, మంజునాథ్, దుస్యాంత్ రెడ్డి, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.



## మేడ్చల్‌లో కంటైనర్ అదుపుతప్పి డివైడర్ను ఢీకొట్టింది

**- రెండు కిలోమీటర్ల ట్రాఫిక్ జాం**



మేడ్చల్, మేజర్ న్యూస్ (ఆగస్టు,19): మేడ్చల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం అతివేగంగా దూసుకొచ్చిన భారీ కంటైనర్ అదుపుతప్పి డివైడర్ను ఢీకొట్టింది. ట్రాఫిక్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం– మేడ్చల్ నుంచి తూప్రాన్ వైపు వెళ్తున్న కంటైనర్ మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలోని అత్వెల్లి వార్డులో రేకులబావి సమీపంలోని 44 జాతీయ రహదారిపై అదుపుతప్పి డివైడర్ను ఢీకొట్టింది.ఈ ఘటనలో ఎటువంటి ప్రాణనష్టం జరగకపోయినా, రెండు కిలోమీటర్ల మేరకు భారీగా ట్రాఫిక్ నిలి చిపోయింది. సమాచారం అందుకున్న ట్రాఫిక్ పోలీసులు వెంటనే సంఘట నా స్థలానికి చేరుకుని వాహనాలను పక్కదారి మళ్లించి ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు.

## మద్యం తాగి వాహనం నడిపిన ఇద్దరికి 3 రోజుల జైలు శిక్ష, రూ. 3000 జరిమానా....

**మోమిన్ పేట్, మేజర్ న్యూస్ (ఆగస్టు 19):** మద్యం తాగి వాహనం నడిపిన ఇద్దరు వ్యక్తులకు మూడు రోజుల జైలు శిక్ష మూడు వేల జరిమానా విధించినట్లు మోమిన్ పెట్ పోలీసులు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... మండల పరిధిలో పోలీసులు నిర్వహిస్తున్న డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షల్లో తాగి వాహనం నడిపి పోలీసులకు పట్టుబడిన 1 కుడిగుంట విజయకుమార్ (37)..2 అరి గే ఉదయ్ కుమార్ (36) వ్యక్తులకు వికారాబాద్ కోర్ట్ జడ్జి అట్టి వ్యక్తులకు మూడు రోజులు జైలు శిక్ష మరియు 3 వేల జరిమానా విధించినట్లు తెలిపారు.కావున ప్రజలు ఎవరు మద్యం సేవించి వాహనాలు నడపరాదని పోలీసులు తెలిపారు.

# టీఎన్‌జీఓ జిల్లా కార్యవర్గ సమావేశం

**- ఉద్యమానికి సిద్ధం కావాలి : బి. రవి ప్రకాశ్**



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 19 (మేజర్ న్యూస్):**
తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్, తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు బి. రవి ప్రకాశ్ ఆధ్వర్యంలో జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా కలెక్టరేట్ లో మినీ సమావేశపు మందిరంలో మంగళవారం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా బాడీ పదాధికారులు, యూనిట్, ఫోరం అధ్యక్షులు, కార్యదర్శులు విస్తృతంగా హాజరయ్యారు.ఈ సందర్భంగా బి. రవి ప్రకాశ్ మాట్లాడుతూ,... "2025 సభ్యత్వ నమోదు సమయానికి పూర్తి చేసి సంఘ బలం మరింతగా పెంచుకోవాలి. సమిష్టిగా ఉంటేనే ఉద్యోగుల హక్కులు కాపాడగలం" అని పిలుపునిచ్చాడు.

**కలెక్టరేట్ లో బోనాలు- వినాయక చవితి వేడుకలు**

జిల్లా ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు ఆగస్టు 21న కలెక్టరేట్ బోనాలు, ఆగస్టు 27న వినాయక చవితి వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొని సంప్రదాయాన్ని నిలబెట్టాలని సూచించాడు. ఇందుకోసం ప్రత్యేక సమన్వయ కమిటీని ఏర్పాటు చేసి, ప్రతి కార్యక్రమం విజయవంతం అయ్యేలా కృషి చేయాలని తెలిపాడు.

**ఉద్యమం తప్పనిసరి : బి. రవి ప్రకాశ్**

ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై రవి ప్రకాష్ మాట్లాడుతూ, ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోకపోవడం, మొండి వైఖరి కారణంగా ఉద్యమ కార్యాచరణ తప్పనిసరిగా మారిందని స్పష్టం చేశాడు.రాష్ట్ర స్థాయిలో అక్టోబర్ 12న హైదరాబాద్‌లో "చలో హైదరాబాద్" పేరిట లక్షమంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షన ర్లు పాల్గొనే భారీ "జంగ్ సైరన్" సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చాడు. జిల్లా కార్యదర్శి భరత్ కుమార్, కోశాధికారి శేషసాయి గిరికాంత్, వివిధ యూనిట్ల అధ్యక్ష కార్యదర్శులు కార్తీక్, అక్షయ్, నజీమా, వేణుగోపాల్, భాస్కర్, మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా కీసరలో అంతర్జాతీయ ఫొటోగ్రఫీ దినోత్సవం




**కీసర,మేజర్ న్యూస్,(ఆగస్టు 19):**
కీసరలో వైభవంగా అంతర్జాతీయ ఫొటోగ్రఫీ దినోత్సవం జరిగింది. కీసర మండల శ్రీ రామలింగేశ్వర ఫోటో & వీడియో గ్రఫీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫోటో గ్రఫీ సృష్టి కర్త (లూయస్ జక్వాస్ మండే డాగ్యూరే )186 చిత్రపటంకు కీసర అమరవీరుల స్థూపం వద్ద పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు ప్రభుత్వ పాఠశాలలో, అంగన్వాడీ కేంద్రంలో, పారిశుధ్య కార్మికులకు బిస్కెట్, పండ్లు స్వచందంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో కీసర యూనియన్ అధ్యక్షులు పొన్నం నర్సింగ్ రావు, గౌరవ అధ్యక్షులు ఆవుసుల శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు గన్నేర్ల మధుసూదన్, సలహా దారులు సిహెచ్. శేఖర్, టి. రాజు , సిహెచ్ మహేష్, సంయుక్తకార్యదర్శి సిహెచ్ నరేష్, ఎన్ కిరణ్ , ఎండి ఆఫ్జల్ పాషా, ఆర్ కిషోర్, సిహెచ్ లక్ష్మణ్, సాయి, ప్రవీణ్, ప్రసాద్, కృష్ణ, వై. బాలరాజ్ రమేష్, రాజు పలువురు పాల్గొన్నారు.

# ఇస్రో చైర్మన్ చేతుల మీదుగా డాక్టర్ పట్టా పొందిన కవి రాంచందర్ జీ






బాలాపూర్ మేజర్ న్యూస్(ఆగస్టు 19): ప్రపంచంలోని ప్రముఖ ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి 84వ స్నాతకోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులు కవి మల్లెకేడీ రామచంద్ర జి కి ఇస్రో చైర్మన్ చేతుల మీదుగా డాక్టరేట పట్టా ను అందుకున్నారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శ్రీనిలయ టౌన్షిప్ చెందిన ఉపాధ్యాయులు,కవి మల్లెకేడి రాంచందర్ జీ కి ఉస్మానియా విశ్వవిద్యాలయం 84వ స్నాతకోత్సవం సందర్భంగా ఇస్రో చైర్మన్ వి.నారాయణన్, ఉస్మానియా విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కుమార్ మొలుగరం చేతుల మీదుగా డాక్టరేట్ పట్టా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో మహాశ్వేతాదేవి -కేశవరెడ్డి నవలల్లో గిరిజన జీవన చిత్రణ' అనే అంశంపై డాక్టర్. కె.చంద్రశేఖర్ రావు పర్యవేక్షణలో పరిశోధన చేసినందుకు గాను జూన్ నెల 2024 సంవత్సరం ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్ ను ప్రకటించిందనీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బి. రాజరత్నం, ప్రొఫెసర్ సి కాసిం,డాక్టర్.చావ్వా.వెంకట్ రెడ్డి ,డాక్టర్ సిల్వా నాయక్, డాక్టర్ చంద్రశేఖర్ రావు, డాక్టర్ అంబటి భాను, డాక్టర్ రాయిపర్తి శ్రీనివాస్, డాక్టర్ సుజాత,మరియు బంధుమిత్రులు అభినందించారు. పరిశోధనలో సహకరించిన ప్రతీ ఒక్కరికీ పరిశోధకుడు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేసారు.

# రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఎరువుల గోదాములను ఆకస్మిక తనిఖీ చేసిన కందుకూరు రెవెన్యూ డివిజనల్ అధికారి జగదీశ్వర్ రెడ్డి



ఆమనగల్లు మేజర్ న్యూస్ (ఆగస్టు 19)రైతులునానో యూరియాపై మొగ్గు చూపాలని కందుకూరు రెవెన్యూ డివిజనల్ అధికారి జగదీశ్వర్ రెడ్డి , సహాయ వ్యవసాయ సంచాలకులు శోభారాణి రైతులకు సూచించారు . మంగళవారం ఆమనగల్లు పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయం ఆవరణలోని మనగ్రోమోర్ ఎరువుల గోదామును ఏడిఏ శోభారాణి తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా యూరియా స్టాక్, ఈ పాస్ మెషీన్ ను పరిశీలించిన అనంతరం .ఆయన మాట్లాడుతూ రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉందని రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దన్నారు. రైతులకు అవసరం మేరకే యూరియాను అమ్మాలని స్టోర్ సిబ్బందిని ఆదేశించారు. యూరియా నిల్వల గురించి రైతులు అపోహ చెందాల్సిన అవసరం లేదని యూరియా సరిపడా అందుబాటులో ఉందని రైతులు ఎవరు ఆందోళన చెందవద్దనితెలిపారు, రైతులు నానో యూరియా వైపు మొగ్గు చూపాలని కోరారు.

# చౌదరి గూడెం లో నీ వి యన్. పంక్షన్ హాలులో శాంతి సమావేశం

## - ముఖ్య అతిథిగా సి. ఐ. నర్సయ్య




జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( ఆగస్టు 19): చౌదరి గూడెం లో నీ వి యన్. పంక్షన్ హాలులో మంగళవారం సాయంత్రం 4 గంటలకు శాంతిసమావేశం ఎస్ ఐ విజయ్ ఆధ్వర్యంలో నిర్వహించారు . ముఖ్య అతిథిగా పాల్గొన్న షాద్ నగర్ సి ఐ నర్సయ్య మాట్లాడుతూ ఈ రోజు ఈ సమావేశం ఎందుకు నిర్వ ఇస్తున్నాం%అ% ఈ నెల 27 న వినాయక చవితి సందర్భంగా వినాయక మండపాలు ఏర్పాటు చేసిన వారికి కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అన్నారు. మా పోలీస్ లు మీకు ఎప్పుడు మీ సేవలో ఉంటారని సి ఐ నర్సయ్య తెలిపారు. ఎవరైతే వినాయక మండపాలు ఏర్పాటుచేసే వారు స్థానిక ఎస్ ఐ. విజయ్ ను కలిసి మేము వినాయక మండ పము ఏర్పాటు చేయాలని కోరితే ఎస్ ఐ మీకు పంపే లింకు ద్వారా మిరు దరకస్తుచేసుకో వాలని ఆయన తెలిపారు. మిరు మండపాల దగ్గర అర్ధరాత్రి దాటిన సమయంలో భారీ సౌండ్లు పెట్టరదని సూచించారు. ఒక వేళ పాటల రూపంలో పక్క ఇళ్ల వారిని ఎలాంటి ఇబ్బందులూ పెట్టిన మీ పై చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఈ నెల 27 న వినాయక చవితి నీ ఎంతో సంతోషముగా జరుపుకోవాలని సి ఐ నర్సయ్య కోరారు. ఈ సమావేశంలో స్థానిక ఎస్ ఐ. విజయ్, ఎస్ ఐ. బి. వెంకటేశ్, ఫైర్ స్టేషన్ ఎస్ ఐ. కిషన్, మండల డిప్యూటీ తహశీల్దార్ భాస్కర్, విద్యుత్ ఏ ఈ. రవీందర్, స్థానిక మండల పరిధిలోని అన్ని పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## 3రోజుల పాటు వైభవంగా శ్రీకృష్ణాష్టమి డ్యాన్స్ ఈవెంట్!!




ముషీరాబాద్,మేజర్న్యూస్ : బంగారు తెలంగాణ ఫోక్ ఆర్ట్స్ అకాడమీ డైరెక్టర్ విక్కీమాస్టర్ (ప్రోగ్రాం డైరెక్టర్,నాట్యగురువు)ఆధ్వర్యంలో చిక్కడపల్లి త్యాగరాయగానసభ ప్రధాన ఆడిటోరియంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు మూడురోజుల పాటు కనులపండువగా జరిగాయి. ఇంట ర్నేషినల్/ఆల్ ఇండియాగోల్డ్‌మెడలిస్ట్, ఫైడ్ ఆఫ్ సెలబ్రిటీ, అకాడమీ అధ్యక్షుడు విక్కీమాస్టర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ బంగారు తెలంగ గాణ ఫోక్ ఆర్ట్స్ అకాడమీ బాలల్లోని కళలను వెలికితీసేందుకు నిరంతరం పాటుపడుతుందని అన్నారు. తెలంగాణలోని కళలను ,సంప్రదాయలను విశ్వవ్యాప్తం చేయడమే అకాడమీ లక్ష్యమన్నారు.

## బహుజనుల సంక్షేమంకోసం పోరాడిన మహనీయుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్

సిటీబ్యూరో,మేజర్న్యూస్ః బహుజనుల సంక్షేమంకోసం అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్అని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి అన్నారు. సోమవారం సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 375వ జయంతిని పురస్కరించుకుని జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్ కదిరవన్ పలాని,డి.ఆర్.ఓ. వెంకటాచారిలతోకల్సి హాజరై పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజ్యాధికారంకోసం ప్రజలను చైతన్యపరిచిన మహనీయుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్అని,కుల,మత వర్గ విభేధాలు లేని సమాజంకోసం పోరాడేందుకు సొంత సైన్యాన్ని సిద్ధం చేసుకుని బహుజన రాజ్య స్థాపన చేశాడని ఆమె గుర్తు చేశారు. సామాజిక న్యాయంకోసం, దోపిడి వ్యవస్థ నిర్మూలనకోసం,బహుజన ప్రజలకోసం అహర్నిశలు కృషి చేశారని ఆమె తెలిపారు.

## ఆపదలో ఉన్నారని సహాయం చేస్తే.. ఆత్మహత్యకు దారితీసింది

★నందిగామ మండలం ఈదులపల్లిలో ఉరివేసుకొని భార్య ఆత్మహత్య- భర్త ఆత్మహత్యాయత్నం



నందిగామ, మేజర్‌న్యూస్ (ఆగస్టు 19): ఆపదలో ఉన్నారని సమీప బంధువులకు డబ్బులు సహాయం చేయడమే ఆ భార్యభర్తలిద్దరి ప్రాణాలకు ముప్పు తెచ్చింది.నందిగామ మండలం ఈదులపల్లిలో చోటుచేసుకున్న ఈ ఘటనకు సంబంధించిన వివరాల్లోకి వెళితే సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ కథనమ్ మేరకు ఆదిలాబాద్ జిల్లా నారూర్ మండలం, చిట్టగూడ గ్రామానికి చెందిన దుర్గత రాణి (22), గాయకమేల రాజ్‌కుమార్‌లు ఇద్దరు భార్యాభర్తలు ఉపాధి కొరకు నందిగామ మండలం ఈదులపల్లి శివారులోని ఓ ఫామ్ హౌస్ లో కూలీలుగా పని చేస్తున్నారు. వీరికి సంబంధించిన బంధువుల్లో ఒకరు ఆపదలో ఉన్నారని , డబ్బులు పంపించాలని ద్రుపద రాణిని ఫోన్లో ప్రాధేయపడ్డారు. మానవత దృక్పథంతో ఆమె భర్తకు చెప్పకుండ ఫోన్‌లో ఆన్‌లైన్ ద్వారా డబ్బులు పంపించడంతో విషయం తర్వాత తెలుసుకున్న భర్త మండిపడి మన దగ్గరనే డబ్బులు లేవు మరొకరికి ఎందుకు సహాయం చేశావని ఆమెపై చెయ్యి చేసుకోవడంతో మనస్థాపనకు గురైన దుర్గతరాణి బాత్‌రూంలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డట్లు సి.ఐ తెలిపారు. అనంతరం ఇంటికి తిరిగివచ్చి ఉరివేసుకున్న భార్యను చూసి ఆందోళనకు గురైన భార్య రాజ్‌కుమార్ పురుగుల మందు సేవించి ఆత్మహత్య యత్నానికి పాల్పడగా గమనించిన స్థానికులు ఉస్మానియా ఆసుపత్రికి తరలించినట్లు సి.ఐ తెలిపారు. ఒకవైపు మృతిచెందిన తల్లి, మరోవైపు తండ్రి చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడడం గుర్తించలేని అభం శుభం తెలియని పసి బాలుడు అనాధగా మిగలడం చూపర్లను కంటతడి పెట్టించింది. ఈ సంఘటనపై మృతురాలు తల్లి సుశీల బాబు వాఘ్మారే ఫిర్యాదు మేరకు సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ నేతృత్వంలో ఏఎస్ఐ కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఎన్ఆర్ఎస్‌సిని సందర్శించిన ఇస్రో చైర్మెన్ నారాయణన్



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 19) : రంగారెడ్డి జిల్లా ఫరూఖ్‌నగర్ మండలం అన్నారం గ్రామ శివారులో గల నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్‌ను ఇస్రో చైర్మెన్ డాక్టర్ నారాయణన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇటీవల ఇస్రో నిర్వహించిన జిఎస్ఎల్వీ రాకెట్ ప్రయోగం విజయవంతం అయిన నేపథ్యంలో మంగళవారం అన్నారం గ్రామంలో గల ఎన్ఆర్ఎస్‌సి కేంద్రాన్ని ఇస్రో చైర్మెన్ సందర్శించి జిఎస్ఎల్వీ రాకెట్ కు సంబంధించిన పలు అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్ఆర్ఎస్‌సిలో గల డాటా సెంటర్‌ను ఆయన పరిశీలించి జిఎస్ఎల్వీ రాకెట్ కు సంబంధించిన డాటా తెలుసుకున్నారు. అనంతరం ఎన్ఆర్ఎస్‌సి అధికారులతో ఇస్రో చైర్మెన్ సమావేశమై పలు అంశాలు చర్చించారు.

## దేశభక్తి పరిమళాలు నింపిన 'రాగనాట్యాలయ' 20వ వేడుక




ముషీరాబాద్,మేజర్న్యూస్ : ఏటి శంకర్‌రామన్ (ఎంబిఎం ఆర్ట్స్ ఆఫ్ మ్యూజిక్) ,రాగనాట్యాలయ డైరెక్టర్ భరత నాట్యగురువు రాగరంజని - సంయుక్త ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు త్యాగరాయగానసభ మెయిన్ హాల్లో జరిగాయి కేంద్రీయ విద్యాలయం (ఎక్స్ అసిస్టెంట్ కమిషనర్) శంకర్ రామిశెట్టి , సముద్రాల వేణుగోపాలాచారి పూర్వ కేంద్రమంత్రి అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రాగనాట్యాలయ అకాడమీ బాలలు, ఇతర నాట్యగురువుల బాలలు నృత్యప్రదర్శన ఇచ్చారు. కూచిపూడి,భరతనాట్యం ,ఫోక్ డ్యాన్స్..వివిధ కళారూపాలు ప్రదర్శించారు. ఆడిటోరియలంలో 300మందికి పైగా ప్రేక్షకులు,పేరెంట్స్ సందడి చేసారు.21ఈవెంట్ సెప్టెంబర్27న దసరా పురస్కరించుకుని త్యాగరాయగానసభలో మరో కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు నాట్యగురువు రాగరంజని పేర్కొన్నారు.